teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 172 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 18 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విడుదలైన యూజీసీ నెట్ 2024 ఫలితాలు

### రిజల్ట్స్ తోపాటు కటాఫ్ మార్కులు ప్రకటించిన ఎన్టిఏ



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించే యూజీసీ నెట్ 2024 ఫలితాలు విడుదలను విడుదల చేసింది. గురువారం రిజల్ట్స్ తోపాటు సబ్జెక్టులవారీగా కటాఫ్ మార్కులను కూడా ఎన్టీఏ ప్రకటించింది. అభ్యర్థులు ugcnet.nta.ac.in వెబ్ సైట్ లో తమ ఫలితాలను చూసుకోవచ్చు. ఈ ఏడాది ఆగష్టు 21 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు నిర్వహించిన నెట్ పరీక్షలకు దాదాపు 6లక్షల 84వేల 224 మంది అభ్యర్థులు హాజరయ్యారు. యూనివర్సిటీలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అభ్యర్థుల అర్హతను నిర్ణయించడానికి ప్రతి యేట రెండు సార్లు యూజీసీ నెట్ నిర్వహిస్తారు. యూజీసీ నెట్ ప్రతి ఏడాది జూన్, డిసెంబర్ నెలల్లో రెండుసార్లు నిర్వహిస్తారు.



# మద్యం ధరలపై కన్నేసిన ప్రభుత్వం!

### ధరలు పెంచే యోచనలో సర్కార్



తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. మద్యంతో ఎంజాయ్ చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

.. వివరాలు 2లో

## 3నెలలు మూసి ప్రాంతంలో ఉండి రాజకీయం చేయండి

### అక్కడ నివసించగలిగితే ప్రాజెక్టును ఆపేస్తాం

### బీఆర్ఎస్, బీజేపీ నేతలకు సీఎం కీలక విజ్ఞప్తి



బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులతో పాటు బీజేపీ నేతలైన కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్‌లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక విజప్తి చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదలు ఖాళీ చేసిన ఇళ్లల్లో మూడు నెలలు ఉండండి మీరుంటే ఆ అద్దెను కూడా నేనే కడతాను మూడు నెలలు అక్కడే ఉండి

మిగతా 2 లో

## ఫారెస్ట్ అధికారులను హెచ్చరించిన మంత్రి సీతక్క

ప్రజలపై దౌర్జన్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం

పోడుపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలి



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): ఫారెస్ట్ అధికారులకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. గురువారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధికారులతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. పోడు

మిగతా 2 లో



## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

పరీక్షల నిర్వహణపై కలెక్టర్లు, కమీషనర్లతో వీసీలో సమీక్షా

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): ఈనెల 21 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు జరిగే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. గ్రూప్-1 మెయిన్స్

మిగతా 2 లో

## అడ్వాన్స్ ట్రైన్ టికెట్ బుకింగ్‌లో రైల్వే శాఖ కీలక మార్పులు

ఇకపై 60 రోజుల ముందు మాత్రమే బుకింగ్ కు అవకాశం




.. వివరాలు 2లో



## సర్కార్ పై మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

నమ్మక ద్రోహానికి పాల్పడ్డ రేవంత్ సర్కార్ : మంద కృష్ణ

మాదిగ, ఉప కులాలకు పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): మాదిగలను నమ్మించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాల్సింది మాదిగ, ఉపకులాలకు పిలుపునిస్తున్నామని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో

మిగతా 2 లో

## తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారు

### అక్టోబర్ 23న భేటీ కానున్న మంత్రి మండలి



హైదరాబాద్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. 2024, అక్టోబర్ 23వ తేదీన రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి భేటీ కానుంది. 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ప్రభుత్వం

మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు



### 25 సార్లు "ఢిల్లీ పెద్దల చుట్టూ" ప్రదక్షిణలతో సిల్వర్‌జూబ్లీ

హైదరాబాద్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు సంధించారు. పది నెలల్లో 25 సార్లు, 50 రోజులు ఢిల్లీకి

మిగతా 2 లో

## సింగరేణి జేకే 5 ఓసీలో తవ్వకాలకు ముగిసిన కాలపరిమితి



.. వివరాలు 2లో

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి హైడ్రా కీలక నిర్ణయం

డీఆర్ఎఫ్ బృందాలకు ట్రాఫిక్ నియంత్రణపై శిక్షణ

ట్రాఫిక్ పోలీసులతో కలసి పనిచేయనున్న హైడ్రా డీఆర్ఎఫ్



.. వివరాలు 2లో



## రాష్ట్రంలో ఐదు రోజులు వానలు

హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ

.. వివరాలు 2లో



## ఏడేళ్లలో కేసీఆర్ తెలంగాణను నాశనం చేశాడు

ఏడు లక్షల కోట్ల రూ. అప్పులకు, వడ్డీ నెలకు ఏడు వేల కోట్ల రూ.

తీవ్రమైన విమర్శలు గుప్పించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

.. వివరాలు 2లో



## సర్కారు భూములపై రీసర్వేకు సిద్ధమైన రెవెన్యూ యంత్రాంగం

ప్రభుత్వ భూముల కబ్జాల కట్టడికి ఉపక్రమణ

హైదరాబాద్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ రెవెన్యూ యంత్రాంగం సర్కారు భూములపై రీసర్వేకు సిద్ధమైంది. ప్రభుత్వ భూముల కబ్జాల కట్టడికి ఉపక్రమించింది. ఇప్పటికే

మిగతా 2 లో

## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి
పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో గురువారం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం నుంచి కమీషన్ చైర్మన్ డా. మహేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొనగా, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమీషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరవుతుండగా, దీనికోసం 46 పరీక్షా కేంద్రాలను హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు చేశామని వివరించారు. ఈ పరీక్షలు నిర్వహించే అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు, విస్తృత స్థాయిలో సీనియర్ అధికారులతో పర్యవేక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు నేరుగా ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని, సంబంధిత పోలీస్ కమీషనర్లు కూడా తగు బందోబస్తు ఏర్పాట్లను చేపడుతారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఏవిధమైన స్వల్ప సంఘటనలు జరుగకుండా అత్యంత అప్రమత్తంగా ఈ పరీక్షల నిర్వహణా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి
పోయివస్తివి అంటూ ధ్వజమెత్తారు. పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్‌జూబ్లీ కూడా చేస్తివని ఎద్దేవా చేశారు. తట్టా మట్టి తీసింది లేదు, కొత్తగా చేసింది అసలే లేదంటూ విమర్శించారు. అన్నదాతలు అరిగోసలు పడుతున్నారని, గురుకులాలు గాల్లో దీపాల్లా మారాయని, వైద్యం కుంటుపడిందని, విద్యావ్యవస్థ గాడి తప్పిందన్నారు. మూసి, హైడ్రా పేరుతో పేదోళ్ల పొట్టలు కొట్టారని, 420 హామీలను మడతపెట్టి మూలకు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగలు పండగల్లా లేవని, ఆడబిడ్డలకు చీరలు అందనేలేవని, అవ్వాతాతలు అనుకున్న పింఛను, తులం బంగారం జాడే లేదని ఫైరయ్యారు. స్కూటీలు, కుట్టు మిషిన్లు లేనేలేవని, అయినా ఢిల్లీకి పోయిరావాల్సిందేనంటూ ఎద్దేవా చేశారు.

## సర్కార్ పై మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి
మందకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన నిండు శాసనసభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తొలుత దేశంలో తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తదని హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందన్నారు. ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఎస్సీ రిజర్వేషన్ల అమల్లో పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ముందు వసరులో ఉన్నాయని మందకృష్ణ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండా పోయింది. తేనె పూసిన కత్తిలా ఆయన మాటలు ఉంటాయి. ప్రజలను నమ్మించడంలో ఘనుడే.. మోసం చేయడంలో అంతకంటే ఘనుడు. మాదిగల పట్ల ఆయన మాటలు తేనే పూసినట్టు ఉంటాయి. కానీ అవి మాకు తీపిని అందించవు. మాకు చేదుగానే, మోసంగానే ఉంటాయని మందకృష్ణ తెలిపారు. పరీక్షల నిర్వహణ కానీ అన్ని నోటిఫికేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని రేవంత్ రెడ్డి శాసనసభా వేదికగా చెప్పాడు. దీన్ని కూడా ఆయన విస్మరించాడు. ఇవాళ మాదిగల పొట్ట కొట్టింది రేవంత్ ప్రభుత్వం. 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించారు. ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే అంతకుముందున్న నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్ అది అమలు చేయకుండానే నియామక పత్రాలు అందజేశారు. ఇంది మాదిగ బిడ్డల పొట్ట కొట్టినట్టు కాదా అని రేవంత్ రెడ్డిని మందకృష్ణ మాదిగ నిలదీశారు.

## తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారు

మొదటి పేజీ తరువాయి
ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా చట్టబద్ధంగా మారడం, హైడ్రా ఏర్పాటును హైకోర్టు సమర్థించడం వంటి అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. దీంతో పాటు మూసీ ప్రక్షాళన, రైతు భరోసా విధివిధానాలు, శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి టాపిక్స్‌పై కేబినెట్ డిస్కస్ చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, తెలంగాణలో అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరుతో రైతన్నలకు పట్టుబడి సాయం కింద సంవత్సరానికి ఒక ఎకరాకు రూ.15 వేలు అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రైతు భరోసా గైడ్ లైన్స్ రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. వివిధ వర్గాలతో చర్చలు జరిపిన కేబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా గైడ్ లైన్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపైనే కేబినెట్ భేటీలో చర్చించనున్నట్లు సమాచారం. త్వరలోనే రైతు భరోసా స్కీమ్ ఇంప్లిమెంట్ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించిన విషయం తెలిసిందే.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి హైడ్రా కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గురువారం నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ కార్యాలయంలో నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ట్రాఫిక్ విభాగానికి చెందిన డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలపై ట్రాఫిక్ విభాగంతో కలసి పని చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది. హైడ్రాకు చెందిన డీఆర్ఎఫ్ బృందాలకు ట్రాఫిక్ నియంత్రణపై శిక్షణ ఇప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు లేని సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులతో కలసి హైడ్రా డీఆర్ఎఫ్ బృందం కలిసి పని చేసేలా ఏర్పాట్లు చేయాలని వారు సమావేశంలో చర్చించారు. రెండు విభాగాలు కలసి పని చేయాలని, ముఖ్యమైన సమయాల్లో హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది కూడా రంగంలోకి దించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్షం పడినప్పుడు వరద నీరు (వాటర్ లాగింగ్) చేరే ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టి నీటిని తొలగించేందుకు డీఆర్ఎఫ్ బృందాలతో ట్రాఫిక్ పోలీసులు కలిసి పని చేస్తాయని అధికారులు తెలిపారు. వెంటనే నీరు తొలిగించేలా హార్స్ పవర్ ఎక్కువ ఉన్న మోటర్ల వినియోగంచనున్నట్లు వెల్లడించారు. ఆ నీటిని ఎక్కడకు తోడాలనేదానిపై చర్చ జరిగినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు, వరద కాలువలు, పైపుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం, కొత్త లైన్లను వేసి వరదకు శాశ్వత పరిష్కారం చూపడం వంటివి చేస్తామని వారు తెలిపారు.

## పదేళ్లలో "కేసీఆర్" తెలంగాణను నాశనం చేశాడు

వికారాబాద్ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): పదేళ్లలో కేసీఆర్ తెలంగాణను నాశనం చేశాడని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ విమర్శించారు. తాగుబోతు, తిరుగుబోతు తండ్రి ఉంటే సంసారం ఎలా దెబ్బతింటుందో అచ్చం అలాగే గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రం కూడా ఖరాబు అయిందని, మొత్తం నాశనం చేశారని మండిపడ్డారు. పదేళ్లలో ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారని, ఇప్పుడు వాటికి నెలకు ఏడు వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన పాత అప్పులు కట్టడానికి ఇబ్బందులు పడుతున్నామని.. లేకపోతే ఇప్పటికే అన్ని హామీలను అమలు చేసేవాళ్లని అన్నారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ యస్ రాజేష్ రెడ్డి 2024, అక్టోబర్ 17న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని దామగుండంలో ఏర్పాటు చేయనున్న నేవీ రాడార్ స్టేషన్‌కు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్ని పర్మిషన్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. 2017లో జీవో నెం. 44 ద్వారా పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు బీఆర్ఎస్ సర్కార్ అనుమతులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడేమో దామగుండం నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణానికి వ్యతిరేకంగా అదే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల ప్రభుత్వ హయాంలో పర్మిషన్లు ఇచ్చి ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు.

# మద్యం ధరలపై కన్నేసిన ప్రభుత్వం!

### ధరలు పెంచే యోచనలో సర్కార్



**తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. మద్యంతో ఎంజాయ్ చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతు న్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. ఈ సారి అదే అంచనాతో ముందుగానే ఎక్సైజ్ శాఖ అధికంగా మద్యం నిల్వలను సిద్ధం చేసుకుంది. ఆర్డర్లు కూడా ఊహించిన దాని కన్నా అధికంగా ఉండటంతో రాష్ట్ర సర్కార్ ఖజానాకు కాసుల వర్షం కురిసింది. బార్లు సైతం తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి.

గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకుగానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం.

## 3నెలలు మూసి ప్రాంతంలో ఉండి రాజకీయం చేయండి



మొదటి పేజీ తరువాయి
స్రరాజకీయం చేయండి. మీకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశిస్తున్నా. మీరు మూడు నెలలు అక్కడ నివాసం ఉండగలిగితే ప్రాజెక్ట్‌ను అర్ధాంతరంగా ఆపేస్తాం. మూసీ ప్రక్షాళన ఆపేస్తే టెండర్ అగ్రిమెంట్‌కి నష్టం జరిగితే నా సొంత ఆస్తి అమ్మి కడతా అని సీఎం రేవంత్ సవాల్ చేశారు. అంతేకాదు మూసీ ప్రాజెక్ట్‌పై అసెంబ్లీలు సమావేశాలు పెడదామని విపక్షాలు సలహాలు, సూచనలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తామని అన్నారు. మీరు ఎన్ని రోజులంటే అన్ని రోజులు అసెంబ్లీ సమావేశాలు పెడదామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లోనే అనుమానాలు అన్నీ బయటపెట్టండి. ప్రతీ ప్రశ్నకు తానే స్వయంగా సమాధానం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు మూసీ నది పునరుజ్జీవనమని సీఎం రేవంత్ తెలిపారు. అంతకుముందు సచివాలయంలో మూసీ ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## ఫారెస్ట్ అధికారులను హెచ్చరించిన మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి



భూముల విషయంలో ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించొద్దని హితవు పలికారు. పోడు భూములపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలపై దౌర్జన్యం చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కొమురంభీం ప్రాజెక్ట్‌ను టూరిజంపరంగా అభివృద్ధి చేస్తామని కీలక ప్రకటన చేశారు. ఆడవాళ్ల జోలికి వస్తే ఎవర్నీ వదలం అని మాస్ వార్నింగ్ ఇచ్చారు. త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కీలక ప్రకటన చేశారు. అంతకుముందు బతుకమ్మ చీరల విషయంలో హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్ ఇచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అడుగడుగునా మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచిందని గుర్తుచేశారు. పదేళ్ల గత పాలకుల తప్పిదాలను సరి చేస్తూనే, మహిళా సాధికారత లక్ష్యంగా తాము పని చేస్తున్నామని ఆమె వివరించారు. పదేళ్ల నాడు బతుకమ్మ చీరలంటూ సూరత్ నుంచి నాశిరకం పాత చీరలు తెచ్చి పండగ పూట తెలంగాణ ఆడ బిడ్డలను అవమానించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి రూ. 300 కోట్లతో నాటి ప్రభుత్వం బతుకమ్మ చీరలు కొనుగోలు చేసినా, మహిళలు వాటిని ఏనాడూ కట్టుకోలేదని వివరించారు.

## రాష్ట్రంలో ఐదు రోజులు వానలు



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా, తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుందని సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని ఆ తర్వాత వాయువ దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలతో పాటు వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలుపడుతాయని ఐఎండీ అంచనా వేసింది.

## అడ్వాన్స్ ట్రైన్ టికెట్ బుకింగ్ లో రైల్వే శాఖ కీలక మార్పులు




న్యూ ఢిల్లీ, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): ట్రైన్ టికెట్ అడ్వాన్స్ బుకింగ్ రూల్స్‌లో భారతీయ రైల్వే శాఖ కొన్ని కీలక మార్పులు చేసింది. ఇప్పటిదాకా ట్రైన్ షెడ్యూల్ డేట్‌కు 120 రోజుల ముందుగా టికెట్ బుక్ చేసుకునే సదు-పాయం ఉండేది. ఇకపై 60 రోజుల ముందు నుంచి మాత్రమే ఐఆర్‌సీటీసీలో ట్రైన్ టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఈ మేరకు అడ్వాన్స్ బుకింగ్ విధానంలో భారతీయ రైల్వే శాఖ మార్పులుచేర్పులు చేసింది. ఈ కొత్త రూల్ నవంబర్ 1, 2024 నుంచి అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుక్ చేసుకున్న టికెట్లకు ఈ నిబంధన వర్తించదన్న విషయం రైల్వే ప్రయాణికులు గమనించాలి. రైల్వే టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి ఐఆర్‌సీటీసీ ఒక్కటే మార్గం. చాలా సైట్లు రైల్వే టికెట్ల బుకింగ్ సేవలను అందిస్తున్నా, అవి చివరికి ఐఆర్‌సీటీసీ సర్వర్ ద్వారానే బుక్ అవుతాయి. టికెట్లు కేన్సిల్ చేసుకుంటే ఐఆర్‌సీటీసీ భారీగా కేన్సిలేషన్ ఛార్జీలు వసూలు చేస్తుంది. అయితే ఇవి రకరకాలుగా ఉంటాయి. రైలు చార్టు తయారీకి ముందు కేన్సిల్ చేస్తే తక్కువ చార్జీ, కన్ఫార్మ్ టికెట్‌లను కేన్సిల్ చేసుకుంటే మరింత ఎక్కువ ఫైన్ పడుతుంది. ఉదాహరణకు ఏసీ ఫస్ట్ క్లాస్ టికెట్ కేన్సిల్ చేస్తే రూ. 240 ఛార్జ్ ఉంటుంది. ఎగ్జిక్యూటివ్ క్లాస్ లేదా ఏసీ ఫస్ట్ క్లాస్, ఏసీ టూ-టైర్, ఏసీ త్రీ-టైర్ వంటి టికెట్ల క్లాసులపై క్యాన్సిలేషన్ ఛార్జీలు వేర్వేరుగా ఉంటాయని ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ప్రకటించింది.

## సింగరేణి జేకే 5 ఓసీలో తవ్వకాలకు ముగిసిన కాలపరిమితి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి ఏరియాలో జేకే 5 ఓసీ గనుల నుంచి బొగ్గు తీసేందుకు కాలపరిమితి ముగిసింది. దీంతో 21 వ ఇంక్లైన్ భూగర్భగనిని కలిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంలో కేంద్ర పర్యావరణ మరియు వాతావరణ శాఖల నుంచి అనుమతులు వచ్చాయని జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గును తీసేందుకు ఉపరితల గనిని ఏర్పాటు చేసేందుకు అటవీ భూమిని ఉపయోగించుకుంటామని తెలిపారు. 151.85 హెక్టార్ల భూమికి అటవీశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. దీంతో మరో 12 సంవత్సరాలు బొగ్గును ఉత్పత్తి చేస్తామన్నారు. 3,4 నెలల్లో స్టేజ్ 1 కు సంబంధించిన పనులు పూర్తవుతాయని జీఎం తెలిపారు.

## సర్కారు భూములపై రీసర్వేకు సిద్ధమైన రెవెన్యూ యంత్రాంగం

మొదటి పేజీ తరువాయి



ల్యాండ్ బ్యాంకులో ఉన్న పార్శిల్స్ సైతం ఆక్రమణకు గురవుతుండడాన్ని తీవ్రంగా పరిగణించింది. సర్వేయర్లను రంగంలోకి దింపి మరోమారు ప్రభుత్వ భూములు రీసర్వే చేయించాలని నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో పార్శిల్స్ వారిగా భూములను పరిశీలించి సమగ్ర నివేదికలు రూపొందించాలని నిర్ణయించింది. రెండు రోజుల క్రితం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో మండలాల సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు. తాజాగా ప్రభుత్వ భూములన్నింటిని పరిశీలించి సంబంధిత స్థలంలో కొలతలు చేసి వివరంగా మ్యాపులను తయారు చేయాలని ఆదేశించారు. రంగంలో 17 మంది సర్వేయర్లు అధికార యంత్రాంగం సర్కారు భూముల రీసర్వే కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. జిల్లాలోని 16 మండలాల్లో సుమారు 17 మంది సర్వేయర్లు ఉన్నారు. గోల్కొండ మండలానికి మాత్రం ఇద్దరు సర్వేయర్లు ఉన్నారు. క్షేత్ర స్థాయిలో పార్శిల్ వారిగా సర్వే నిర్వహించి ఈ నెల 31 వరకు నివేదిక సమర్పించేలా ఆదేశించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆలోచన అదానీది, ఆచరణ మోడీది!

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో 28 మార్చి 2023న చేసిన హిందీ ప్రసంగ సారాంశాన్ని సంక్షిప్తంగా నేను ఇక్కడ తెలుగులో ఇస్తున్నాను. కేజ్రీవాల్ బయట ఉండడం తనకు ప్రమాదమని భావించే ఆయనను మోడీ, అక్రమంగా జైల్లోకి తోశారు అనేది ధ్రువపడింది. ఢిల్లీ ముఖ్యమంత్రి ఉపన్యాసం ఇలా సాగింది. అధ్యక్ష మహోదయా! నేను ఈ మధ్య ఒక బిజెపి అగ్రనేతతో మాట్లాడడం జరిగింది. మా మధ్య చాలా సేపు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఆ వివరాలు తెలుసుకుంటే ఇప్పుడు మీకూ, సభలోని వారందరికీ రోమాలు నిక్కబొడుస్తాయి. కళ్ళు బైర్లు కమ్ముతాయి%౫% ఆయన నన్ను ఒక ప్రశ్న అడిగాడు "కేజ్రీవాల్ జీ మీకు ఏమనిపిస్తోంది? మోడీజీ అదానీకి ఎందుకింతగా మేలు చేస్తున్నాడూ?" అని!! నేనన్నాను "వాళ్లద్దరు మంచి మిత్రులు కదా? అందుకని మిత్రునికి సహాయపడుతున్నాడు" అని చెప్పాను. "ఓన్! అంతే అనుకుంటున్నారా?" అని ఆయన చిన్నగా నవ్వుకుంటూ ఇంకా ఇలా అన్నాడు "మోడీజీ ఇంత వరకు ఎవరికీ ఏమీ చేయలేదు. తన భార్యకు ఏమీ చేయలేదు. సొంత తల్లిని ఆదుకోలేదు. గుజరాత్‌లో ఉండే సోదరుడికి, ఇంకా ఇతర కుటుంబ సభ్యులకు, బంధు వర్గానికీ ఎవరికీ ఏమీ చేయలేదు. అంతేకాదు. ఆయనకు రాజకీయ భిక్ష పెట్టిన రాజకీయ గురువుకే ఏమీ చేయలేదు. అలాంటప్పుడు ఒక స్నేహితుడి కోసం నియమ నిబంధనలన్నీ పక్కకు నెట్టి ఇంత పెద్ద మొత్తంలో సహాయం మీద సహాయం మళ్ళీ మళ్ళీ ఎందుకు చేస్తున్నాడూ? అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించి చూడండి" అంటూ కొద్ది సేపు ఆగాడు. "సొంత వాళ్ళను కూడా అశ్రద్ధ చేసి ఎవరి స్వార్థం వాళ్ళు చూసుకునే ఈ రోజుల్లో ఎవరైనా ఒక స్నేహితుడి కోసం దేశాన్ని తాకట్టు పెట్టే పరిస్థితి తీసుకొస్తాడా?" అని ఆయన నన్ను మళ్ళీ ప్రశ్నించాడు. "అయితే మరి విషయమేమిటో మీరే చెప్పండి" అని అడిగాను. నాకేమీ అర్థం కాక.. ఆయన చెప్పడం కొనసాగించాడు."కొంచెం సీరియస్‌గా ఆలోచించండి. మీకే అర్థమవుతుంది! హిడెన్‌బర్గ్ రిపోర్టు వచ్చింది. నాలుగు వైపులా ఛీత్కారాలు వినిపించాయి. అదానీ గ్రూపు కుప్పకూలింది. ఇది అందరికీ తెలిసిన విషయమే! మోడీజీ ఎంతటి స్వార్థజీవి అంటే వారి మధ్య కేవలం స్నేహ బంధమే ఉంటే ఒక్క నిమిషంలో నాకు అతనితో అంటే అదానీతో అవసరమే లేదని చెప్పి, పక్కన పెట్టేవాడు. కాని , అలా జరగలేదు. కారణం ఏమిటీ? ఇప్పటికీ ఆయనకు వెన్నుదన్నుగా ఉంటున్నాడు. ఒక్కోసారి అదానీకి డబ్బులివ్వండని ఎస్‌బిఐకి చెపుతున్నాడు. ఈ రోజే పత్రికలో వార్త వచ్చింది. పిఎఫ్ వారికి కూడా డబ్బులివ్వమని చెపుతున్నాడు. అంటే అదానీకి డబ్బులిచ్చి కాపాడండని మొత్తం ఏజెన్సీలనన్నింటినీ పురమాయిస్తున్నాడు.ఎందుకూ ? ఏ రాజకీయ నాయకుడూ అలా చేయడు. తనకు అప్రతిష్ఠ వస్తుందనుకున్న మరుక్షణమే అలాంటి వారిని దూరం పెడతారు. ఎవడో మునిగిపోతున్నాడంటే ఏ రాజకీయ నాయకుడైనా ఎందుకు పనిగట్టుకుని అన్ని వైపుల నుండి అన్ని రకాలుగా సహాయ పడతాడూ? కొద్దిపాటి ఇంగిత జ్ఞానం ఉన్నవారికైనా విషయం అర్థమవుతుంది" అని అన్నాడు ఆ బిజెపి ముఖ్యనేత. అవును అందులో ఇంకా ఏదో విషయం దాగుందని నాకు అనిపించింది. అందుకే నేనన్నాను. "నిజమే కదా? మరి మోడీజీ ఎందుకు అలా చేస్తున్నాడో నాకైతే అర్థం కావడం లేదు. ఘోరంగా నష్టపోయి, కూలిపోయే వారికి ఏ రాజకీయ నాయకుడైనా ఎందుకు సహాయ పడతాడూ? అసలు విషయమేమిటో చెప్పండి!" అని అడిగాను కొంచెం ఉత్సుకతతో. "అసలు విషయమేమంటే బయటికి చూపించేది అదానీని.. లోపల ఉన్నది మోడీజీనే" అన్నాడు. "అరె! అదెలా?" నా ఉత్సుకత పెరిగింది. "బయటి ప్రపంచానికి అదానీని చూపిస్తున్నాడు గాని, లోపల ఆ డబ్బులన్నీ మోడీవే. మోడీ నుండి 10/ 15/ 20 శాతం కమీషన్ తీసుకుని పని చేసే ఫైనాన్సియల్ మేనేజర్ అదానీ! అంతే ప్రపంచ ఐశ్వర్యవంతుల జాబితాలో అదానీ పేరు రెండోదిగా ప్రకటించినపుడు మనం అర్థం చేసుకోవాల్సిందే మంటే ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో మోడీ రెండవవాడిగా నిలిచాడు అని! రేప్పొద్దున అధికారం కోల్పోయి జెపిసి, ఇడి, సిబిఐలతో విచారణ జరిగితే గనక, దొరికిపోయేది అదానీ కాదు మోడీనే! నిండా మునిగేది అదానీ కాదు, మోడీనే! అదానీ దివాలా తీశాడంటే మోడీజీ దివాలా తీశాడనే అర్థం!! ఆయన చెపుతున్న మాటలకు నేనాశ్చర్యపోయాను. నాకు నమ్మశక్యంగా అనిపించలేదు. అందుకే అన్నాను. "మోడీజికి అంతడబ్బు ఎందుకూ? కుటుంబమే లేనోడు. అంత డబ్బు ఏం చేసుకుంటాడు పాపం!!" "పాపం కాదు, కేజ్రీవాల్‌జీ అది దాహం! ధన దాహం!! అదొక పిచ్చి. అదొక మైకం.. దానికి హద్దే ఉండదు. దానికి అలవాటు పడిన వాడు వెనక్కి తగ్గడు. విచక్షణా శక్తి కోల్పోతాడు. ప్రపంచంలోని ధనవంతులంతా ధన సంపాదనలో ఇంకా ఇంకా ఎందుకు తాపత్రయ పడుతున్నారూ? సామాజిక సేవా కార్యక్రమాలు ఎందుకు చేపట్టడం లేదూ? ఒక్కసారి ఆలోచించండి. నెత్తికెక్కిన వాడు ఒక పిచ్చివాడిలా ప్రవర్తిసాడు ఎన్ని అనైతిక కార్యక్రమాలకైనా సిద్ధపడతాడు. ఏదిఏమైనా కానీయండి. వ్యక్తిగతం గా తన స్వార్థం తను చూసు కుంటాడు" అని ఆ బిజెపి అగ్ర నాయకుడు చెప్పినపుడు నాకొక కొత్త విషయం తెలిసినట్లయింది. నమ్మక తప్పలేదు. ఆయన చెప్పిన కోణంలో ఆలోచిస్తే నిజమే! మోడీజీ ఈ పదేళ్ళలో అలాంటి అనైతిక కార్యక్రమాలకే ప్రాధాన్యమి చ్చాడని అనిపించింది. అయితే, మోడీ ప్రపంచ ధనవంతుల్లో అక్రమంగా మొదటి వాడిగా నిలవాలని తాపత్రయపడుతున్నాడా? హమ్మా!! నా పరిస్థితిని గమనించి ఆ బిజెపి అగ్రనేత మరికొంత వివరంగా చెప్పసాగాడు. గుడ్లప్పగించి వినడం నా వంతయ్యింది. అధ్యక్ష మహోదయా! ఆయన ఇలా చెప్పాడు "కేజ్రీవాల్ జీ! ఆ మధ్య మోడీజీ శ్రీలంకకు వెళ్ళారు. మీకు గుర్తుంది కదా? శ్రీలంక రాష్ట్రపతి రాజపక్స. రాజపక్సను కలిసి అక్కడి విండ్ ప్రాజెక్టును బలవంతంగా అదానీ గ్రూపునకు ఇప్పించి వచ్చాడు ఆ స్థాయి నేతలు ఎవరైనా అంతగా దిగజారిమీ ప్రాజెక్టు నేను చెప్పిన వారికే ఇవ్వండని ప్రాధేయపడరు. కానీ, నైతికతను, స్థాయిని, హోదాను మరిచిన మోడీ దేశ ఔన్నత్యాన్ని కూడా లెక్కచేయకుండా రాజపక్స దగ్గర దేబిరించి, విండ్ ప్రాజెక్టు అదానీకి ఇప్పించివచ్చాడు.

# ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చెపించుకోవాలి

**- ఎస్బిఐ మేనేజర్ వెంకట జయరాం**



గరిడేపల్లి, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చెపించుకోవాలని గరిడేపల్లి శాఖ ఎస్బిఐ మేనేజర్ వెంకట జయరాం అన్నారు. గురువారం గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో జన్ సురక్ష యోజన కార్యక్రమంలో భాగంగా ఎస్బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో హుజూర్నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాలు లేని వారికి పిఎం జనధన్ యోజన క్రింద ఖాతాలు తెరుచుకోవాలని, అకౌంట్ తీసుకున్న ప్రతీ ఒక్కరూ, అలాగే ఉన్నవారు కూడా పిఎం జీవన్ జ్యోతి భీమా యోజన రూ.436లు, అలాగే పిఎం సురక్ష భీమా యోజన కింద ఒక ఏడాదికి రూ.20 కట్టి వీటి నుంచి వచ్చే లబ్ది పొందాలన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్సు చేయించుకొని బ్యాంకులలో అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సెంట్రల్ ఫర్ ఫైనాన్షియల్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మేము మీ దగ్గరికి వచ్చి ఖాతాలు లేని వారికి ఖాతాలు తెరవడం, భీమా ప్లాన్స్ లేనివారికి భీమా ప్లాన్స్ చేపిస్తామని అన్నారు. అంతేకాకుండా 0-10 సంవత్సరాల లోపు అన్న ఆడపిల్లలందరికి సుకన్య సమృద్ధి యోజన కింద ఖాతాను ప్రారంభించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రేమ లత, ఏఎల్ఓ భిక్షం, ఎస్బిఐ బీసీ పాయింట్ హేమ, గ్రామ ప్రజలు కుక్కడపు భిక్షం, అనంత్ రెడ్డి, రాంబాబు, వెంకటమ్మ, లలిత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



ఆత్మకూర్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల, జూరాల, గుంటిపల్లి, మేడేపల్లి, తిప్పడంపల్లి, ఆరేపల్లి పలు గ్రామాలలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామాలలో వాల్మీకి చిత్రపటాలకు పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూలమల్ల గ్రామంలో వాల్మీకి విగ్రహానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాల్మీకి సంఘ రాష్ట్ర కన్వీనర్ మండ్ల రామకృష్ణ ఆయా గ్రామాల వాల్మీకి సంఘ నాయకులు సైకసహదేవ్, గడ్డం భీమన్న, సత్తన్న, నరేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వీఐపీల కన్న సామాన్య భక్తులకే ప్రాధాన్యమివ్వాలి

**- శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ**

**- ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్**



దేవరకద్ర, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): వీఐపీల కన్న సామాన్య భక్తులకే ప్రాధాన్యమివ్వాలని, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి వివిధ శాఖ అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం లోని శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన పరిధిలో బ్రహ్మోత్సవాలపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు.అన్ని శాఖల జిల్లా అధికారులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. ముఖ్యంగా నవంబర్ 6 నాడు అలంకారం మరియు నవంబర్ 8 నాడు ఉద్దాల ఉత్సవం రోజు ప్రజలు లక్షలాదిగా తరలి వస్తారని,దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్ ల వద్ద, పార్కింగ్ వద్ద పటిష్టమైన బారికేడ్ల వ్యవస్థ ఏర్పాటు చేయాలని, మంచినీటి కొరత లేకుండా చూడాలని, కరెంట్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలని, శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మహాలక్ష్మీ ఉచిత బస్సు సౌకర్యం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్కువ బస్సులు నడపాలని, ముఖ్యమైన రహదారులు వెడల్పు చేసి, రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, చైన్ స్నాచింగ్,పిక్ పాకెటర్లను దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ పోలీస్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. ఈవ్ టీజింగ్ దృష్టిలో ఉంచుకొని షీ టీంలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖ అధికారులు, కురుమూర్తి దేవాలయ పాలకమండల సభ్యులు మరియు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఈగ శ్వేతా ప్రమాణం



దమ్మాయిగూడ, మేడ్చల్ 17 అక్టోబర్ (తీన్మార్ న్యూస్): మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో మార్కెట్ చైర్మన్ గా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ తో పాటు డైరెక్టర్లుగా ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, తదితరులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన వసతులు కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం జరుగుతుందని, రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, కీసర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యత పెంపొందించుకోవాలి

**ఎంఎల్ఏ మేఘా రెడ్డి**



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్ ): ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుతోపాటు క్రీడల్లోను నైపుణ్యత ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే రాష్ట్ర జాతీయస్థాయిలోను మంచి గుర్తింపు ఉంటుందని విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నత చదువులు అభ్యసించి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా క్రీడాశాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరి సమ్మయ్యకు నివాళ్లు అర్పించిన కన్నాయిగూడెం గ్రామస్థులు



ములుగు, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): కన్నాయిగూడెం గ్రామంలోని నీరు పేద కూలి రైతు ఆలూరి సమ్మయ్య అనారోగ్యంతో మరణించగా వారి దశ దిన కర్మకు గ్రామంలోని రైతులు హాజరై వారి చిత్రం పటానికి నివాళులు అరిపంచి వారి కుటుంబ సభ్యులకు 50కిలో లా బియ్యం వారికి ఆర్థిక సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా రైతులు డాబాకట్ల నర్సాక్క పాయం ప్రతిమ మరియు రైతులు డాబాకట్ల సారయ్య. గొంది సారయ్య దుగ్గి సారయ్య దుగ్గి రమేష్ పావురాల బిక్షపతి గొల్ల రఘు అజ్జిమిరా రవికుమార్ అంగోతు రామకృష్ణ పాయం స్వామి కల్తీ సారంగపని తదితరులు పాల్గొన్నారు.

# పురాతన ఆలయాలను ఉపయోగంలోనికి తేవాలి





**- జాకారంలోని శివాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ములుగు జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): పురాతన శివాలయాన్ని ఉపయోగంలోనికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు మండలం జాకారంలోని శివాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయం చుట్టు ప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయితి శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం స్థల హద్దులను గుర్తించి పూర్తి వివరాలను సమర్పించాలని రెవిన్యూ అధికారులను సూచించారు. గుడిని అభివృద్ధి చేయుటకు పురవస్తు శాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్న చిట్టన్న



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన గొల్ల చిట్టన్న (45) అనే వ్యక్తి కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు పోలీసులు వివరాల ప్రకారంగా బుధవారం రాత్రి 11 గంటలకు కడుపునొప్పి భరించలేక ఇంటి నుండి వెళ్లిపోయి ఊరి చివరలో ముస్లిం సోదరులకు ఈద్గుగా దగ్గర చెట్టుకు ఉరి వేసుకున్నట్లు వారు తెలిపారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొ ని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య గత సంవత్సరంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆదుకోవాలని గ్రామ నాయకులు అన్నారు.


# నిమ్స్‌లో 10 నెలల్లో 101 కిడ్నీ మార్పిడి సర్జరీలు

**- ఆరోగ్యశ్రీ కింద పూర్తిగా ఉచితం : డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ**



హైదరాబాద్: 10 నెలల్లోనే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేసిన ప్రభుత్వ దవాఖానగా నిమ్స్ హాస్పిటల్ అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకూ 101 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేశామని నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప ప్రకటించారు. నిమ్స్ ఆస్పత్రిలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో 55 కిడ్నీలను బాధిత పేషెంట్ల కుటుంబ సభ్యులు దానం చేయగా, ఇంకో 46 కిడ్నీలను బ్రెయిన్ డెత్ కేసుల నుంచి సేకరించి పేషెంట్లకు అమర్చినట్టు వివరించారు. 4 లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు, ఒక హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ కూడా చేశామని ఆయన వెల్లడించారు. ఈ సర్జరీలు అన్నీ ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా చేశామన్నారు. పేషెంట్లకు అవసరమైన మెడిసిన్ కూడా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందిస్తున్నామని గుర్తు చేశారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాం టేషన్ సర్జరీలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పూర్తి సహకా రంతో తాము ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద ట్రాన్స్ ప్లాంటేషన్ ప్యాకేజీల ధరలను కూడా సవరించడంతో,అవసర మైన అన్ని రకాల సదుపాయాలను కల్పించగలుగుతున్నామని ఆయన చెప్పారు.

# డీజే యజమానికి 30 వేల రూపాయల ఫైన్



### – ఇకపై అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తే ఉపేక్షించబోము
### – గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్


గరిడేపల్లి, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఇటీవల అనుమతులు లేకుండా డీజే నిర్వహించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే డీజే ని సీజ్ చేసి ఆ వ్యక్తిని గురువారం తాసిల్దార్ ముందు హాజరు పరచగా తాసిల్దార్ కవిత డీజే యాజమానికి 30 వేల రూపాయల జరిమానా విధించింది. అనుమతులు లేకుండా డీజే నిర్వహించమని నెల రోజుల క్రితం తాసిల్దార్ దగ్గర లక్ష రూపాయల పూచీకత్తు పై బైండోవర్ చేసిన తర్వాత కూడా డీజే నడపడం పై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేసి, డీజే ని సీజ్ చేసి తాసిల్దార్ ముందు ప్రవేశపెట్టడంతో ఆమె ఫైన్ విధించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఇకపై మండలంలో ఎవరైనా సరే అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తే కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మిరాసిపల్లి గ్రామంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతోత్సవాలు



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శాలు, ధర్మం పట్ల తన అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమైన శ్రీరాముడి జీవితాన్ని రామాయణం రూపంలో మహాకావ్యంగా రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు మిరాశిపల్లి గ్రామ ప్రజలు శ్రీరాముని ఆదర్శాలు,ఆలోచనలను స్మరించు కుంటూ వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కావాలి శివ నాయుడు, రామాంజనేయులు, అనిల్ కుమార్ నాయుడు, ఏల్లపు ఈశ్వర్, జియంఆర్ అన్న సోషల్ మీడియా శంకరమోని అశోక్ ముదిరాజ్, గ్రామ యువకులు చాలా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్ట్



### రెండు బైకులు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

పరకాల, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): గురువారం ఉదయం హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామ శివారులో రూట్ వాచ్ చేసి సూర్యనాయక్ తండా నుండి కొప్పులకు గుడుంబా రవాణా చేస్తున్న సూర్యనాయక్ తండాకుచెందిన బానోత్ నరేష్ తండ్రి నందు, ఆజిమిరా రాజు తండ్రి దేవా అనే ఇద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి (10) లీటర్ల గుడుంబా, రెండు బైక్ లను పరకాల ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ రూట్ వాచ్ లో ఎస్ఐ జ్యోతి, కాన్స్టేబుల్‌లు అఖిల్, విజయ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా 5వ నూతన కమిటీ ఎన్నిక

కంఠేశ్వర్ :నిజామాబాద్ జిల్లా ఐద్వా 4వ మహాసభల సందర్భంగా నూతనజిల్లా కమిటీ 13 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలకు దాడులకు వ్యతిరేకంగా నిరంతరం ఎప్పటికప్పుడు స్పందిస్తూ విద్యా వైద్యం స్థానిక సమస్యలు అలాగే సంక్రాంతి ముగ్గుల పోటీలు దసరా బతుకమ్మ సంబరాల్లో ఇలా ప్రతి ఒక్క కార్యక్రమాలు ఆందోళనలు చేస్తూ మహిళలకు వస్తున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకు సదస్సులో సెమినార్లు నిర్వహిస్తూ ఐద్వా ముందుంది.

# పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఆత్మకూర్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం మూలమల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రోజు మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి శ్రీ పాండురంగ స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి ఆధ్వర్యంలో చిట్టెం రామ్మోహన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండలం మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ వార్డ్ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరేశలింగం జి వేణుగోపాల్ రెడ్డి గ్రామ అధ్యక్షులు గడ్డం భీమన్న కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా మాజీ ఉపసర్పంచ్ రంగారెడ్డి గ్రామ నాయకులు పిన్నంచర్ల మాసన్న రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలపై ఎస్సై అవగాహన: ఎస్సై కురుమయ్య




నర్వ, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై కురుమయ్య తెలియజేసారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మండలంలోని ఉండేకోడ్ గ్రామపంచాయతీలో స్థానిక ఎస్సై కురుమయ్య గ్రామస్తులకు, వ్యాపారస్తులకు గురువారం సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ సీసీ కెమెరాల వలన దొంగతనాలు నిర్మూలించుటకు, వాస్తవాలు తెలుసుకోవడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. డయల్ 100 కు ఫోన్ చేసిన ఐదు నిమిషాల్లో పోలీసులు బాధితుల వద్దకు చేరుకుంటారని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల నేరాల సంఖ్య అదుపులోకి వస్తుందని, నేరాలను త్వరగా పట్టుకోవడంలో ఎంతగానో దోహదపడతాయని చెప్పారు.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామానికి చాలా లాభాలు ఉన్నాయన్నారు. నేరాలను అదుపు చేయడంతో పాటు రాత్రిపూట దొంగతనాలను నివారించవచ్చున్నారు. అలాగే వాహనాల రాకపోకలను గుర్తించవచ్చున్నారు. సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యే వీడియో ఫుటేజీలతో ముఖ్యమైన కేసులను ఛేదించవచ్చని చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు, వ్యాపారస్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీష్, రాజు రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి అందరికి స్ఫూర్తి ప్రదాత

### ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): రామాయణం మహాకావ్యం రచించడం ద్వారా, సమాజానికి మానవ సంబంధాల విలువలను పరిచయం చేసిన మహర్షి వాల్మీకి స్ఫూర్తి ప్రాధాత అనీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వాల్మీకి జయంతి పురస్కరించుకొని మొదటగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, వనపర్తి జిల్లా ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన వేడుకల్లో, ఎమ్మెల్యే మేఘా రెడ్డి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివేకానంద చౌరస్తా లో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనుషులు సత్ప్రవర్తన, సన్మార్గంలో అలవర్చుకోవడం మహర్షులవుతారనడానికి మహర్షి వాల్మీకి జీవితం తర్కాణం అన్నారు. ఆత్మగౌరవంకు విలువనివ్వని గత బిఆర్ఎస్ నియంతపాలన కు ప్రజలు చరమగీతం పాడారని గుర్తుచేసారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు కేవలం టెంకాయలు, కొట్టుడు,ఫ్లెక్సీలు కట్టడానికే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఇచ్చిన,పది సంవత్సరాల కాలం లో విగ్రహంను ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో 80 శాతం పూర్తి అయిన సాగునీటి ప్రాజెక్టులకు కన్నాలు పెట్టి,రైతులకు తానే నీరందించామని చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు.

2014 నుండి 2023 వరకు వనపర్తి నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి పనుల పై తాను రాజీవ్ గాంధీ చౌరస్తాలో చర్చకు సిద్ధమని తాము చేపట్టిన భూతద్దపు అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ వీసిరారు.

# 4వ బెటాలియన్లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



మామునూరు, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామూనూరు నాలుగవ బెటాలియన్ ఆవరణలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ వాల్మీకి భారతీయ సాహిత్యానికి అపారమైన కృషి చేసిన మహాను భావులని రామాయణాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. వాల్మీకి మహాకవి ఆయన కవిత్వం కేవలం కవిత్వం కాదు ఈ జీవితం అనుభవా లను ప్రతిబింబించేది ఆయన రచనలు నేటి రోజున మనకు స్ఫూర్తి మరియు మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరావు, వీరన్న ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శోభన్, రవి, కిరణ్, సర్వర్, చంద్రన్న ,పురుషోత్తం రెడ్డి, రాజిరెడ్డి, రమేష్ ,వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ



ములుగు, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన అధ్యక్షుడిగా అబ్బాపూర్ గ్రామానికి చెందిన బాదం ప్రవీణ్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా పల్లెపాటి సమ్మిరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్, జనరల్ సెక్రటరీగా గురిజాల సహోదర్ రెడ్డి, జిల్లా కోశాధికారిగా ఎలగందుల మోహన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొమురవెల్లి హరినాథ్, జిల్లా ఉ పాధ్యక్షులుగా కాసిడి సుదర్శన్ రెడ్డి,అక్కల రగోత్తం, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా డ్యాగల భద్రయ్య, వి ఎన్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబెర్స్ గా లక్ష్మినారాయణ, వేలెంధర్ తో పాటు శాశ్వత ఆహ్వానితులుగా అనిల్ కుమార్, శ్రవణ్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామిని దర్శించుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని గురువారం రోజు మక్తల్ నియోజక వర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాండురంగ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర గీతా సెల్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూరు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి గ్రామ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ గ్రామ పెద్దలు ప్రతాప్ రెడ్డి యుగంధర్ రెడ్డి సైక సహదేవ్ ఎంపిటిసి లక్ష్మన్న శేఖర్ నరేష్ రాజు కావలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచి అనిల్ ను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల నియోజకవర్గం, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి మాజీ సర్పంచ్ కేదాసి అనిల్ కు హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కాగా గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాస్పిటల్ కు వెల్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సర్జరీ చేసిన వైద్యులు డాక్టర్ నాగేశ్వర్ రావుతో మాజీ ఎమ్మెల్యే మాట్లాడి అనిల్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రం



పాలకీడు, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): పాలకీడు మండలం జానపహాడ్ గ్రామంలో వరి ధాన్యం కేంద్రంను తహసీల్దార్ కరుణాకర్ గురువారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన దాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐ కేపీ సెంటర్‌లో ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుబ్బారావు మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింరావ్ మండల ఏపీఎం, ఏఈవో గోపి స్వయం సహాయక సంఘం సభ్యులు ఉమా జ్యోతి గ్రామ కార్యదర్శి వెంకట్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు శ్రీకాంత్ చంటి మల్లేష్ రాంనర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాంపస్ లో అధ్యాపకుల నిరసన

భిక్కనూర్: మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న తెలంగాణ విశ్వవిద్యాల దక్షిణ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సహాయ ఆచార్యులు పదోన్నతులు ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నందున అధికారుల నిర్లక్ష్యం కారణంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించకపోవడం, అర్హత ఉన్న పదోన్నతులు పొందలేక పోతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి పదోన్నతులు కల్పించాలని కోరారు. అనంతరం సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ బాబు, హరిత, అంజయ్య, నాగరాజు, ప్రతిజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో ముందంజలో ఉంచాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్**



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ కార్యక్రమాలపై, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ అధ్యక్షతన హెల్త్ సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా కీటక జనిత వ్యాధులైన చికెన్ గునియా, మలేరియా, డెంగు ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదేవిధంగా అసంక్రమిత వ్యాధులైన డయాబెటిక్, హైపర్ టెన్షన్, క్యాన్సర్ వ్యాధులను 30 సంవత్సరాల పైబడిన వారందరినీ పరీక్ష చేయించి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కి లింకు చేయవలసిందిగా, ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించవలసిందిగా కోరడం జరిగింది. విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాల అమలులో, పుట్టిన దగ్గర నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని, వందశాతం అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నేషనల్ ట్యూబర్ క్లోసిస్ (క్షయ వ్యాధి) కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా రెండు వారాల మించి దగ్గు ఉన్నచో, తెమడ పరీక్ష చేయించుకోవాలని అశ్రద్ధ చేయకూడదని క్షయ వ్యాధి రాకుండా బీసీజి టీకా వేయించుకో కునేలాగా ప్రోత్సహించాలని వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహారం తీసుకోవాలని తద్వారా క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకోవచ్చని పేర్కొనడం జరిగింది. మాతా శిశు సంరక్షణలో భాగంగా 12 వారాల లోపు గర్భిణీల స్త్రీల నమోదు చేయించుకోవాలని, మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి తో మూడు, నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో పరీక్షలు చేయించాలని దీనికి గాను గర్భిణీ స్త్రీలను 102 వాహనంలో తీసుకొని వెళ్లవలసిందిగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు అయ్యేలాగా కృషి చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్త్ సూపర్వైజర్స్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రావణ్ కుమార్, రవీందర్ రావు డీపీఎంఓ, కె.వి.రాజు, పురుషోత్తం, గీత, శారద, హెచ్.ఇ.లు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్, వడ్డే పోయిన శ్రీనివాస్ %ాఖూ%, నీలిమ, రుక్ముద్దీన్ డీపీఎం, డి డి ఎం సోమిత్, రవి,జిల్లాలోని సూపర్వైజర్లు పాల్గొనడం జరిగింది.

# 30 సం. పైబడిన వారికి మధుమేహ, బిపి పరీక్షలు నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఆరోగ్య కార్యకలాపాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారలోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాలలో చేర్చాలని తెలిపారు. అలాంటి చిన్నారుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సమితి సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. యాస్పిరేషనల్ బ్లాకు మండలాలైన పలిమెల, మహా ముత్తారంలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఏ ఎన్సీ రిజిస్ట్రేషన్స్ 98 శాతం జరుగుతున్నాయని నూరు శాతం చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్య సేవల అభివృద్ధి, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, టీకాల పంపిణీ, మాతాశిశు సంరక్షణ కార్యక్రమాలు మరియు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వైద్య సేవల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంపై ప్రణాళికలు రూపొందించారలని సూచించారు. ప్రతి ఒక్కరికీ సత్వర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిరంతరం వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, అత్యవసర చికిత్స సేవలను మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై వైద్యాధికారులు దృష్టి సారించాలని సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యానికి ధికారి డా మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): ఆది కవి, మహా కవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని చరిత్రే చెప్తోందని, ఈ రోజు మనం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని అన్నారు. రెండు పక్షులలో ఒకటి మరణించిన సందర్భం లో శోకం నుండి మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. అందరికీ అనుసరణీయం అయిన రామాయణం రచించిన ఆది కవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని తెలిపారు. జ్ఞానం ఎవరో ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని కలెక్టర్ అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.హౌఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జయంతి, ఇతర జిల్లా అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు సాంబశివరావు, ఐలయ్య కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మెడికల్ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెడికల్ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలప్రొఫెసర్లు, సింగరేణి జి.యం, వైద్య కళాశాల కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వైద్య కళాశాలను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వైద్య కళాశాలలో 120 మంది బాలికలు, 80 మంది బాలురు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని సింగరేణి అధికారులతో చర్చించి అదనంగా రామప్ప కాలనిలో ఒక బ్లాక్, 14 క్వార్టర్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వైద్య కళాశాల భవన నిర్మాణానికి పెండింగ్ ఉన్న బకాయిలు మంజూరు చేస్తామని అన్నారు. అసంపూర్తిగా ఉన్న కళాశాల భవనాన్ని సంవత్సరం కాలంలో పూర్తి చేయిస్తామని అన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహణకు అవసరమయ్యే ప్రాక్టికల్ ల్యాబ్, లెక్చరర్ హాల్ ను 20 రోజులలో అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. విద్యార్థులు కళాశాల నుండి జిల్లా ఆసుపత్రికి వెళ్ళడానికి 2 బస్సులు ఏర్పాటు చేస్తామని 21వ తేదీ నుండి రెండవ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం తరుపున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు అడ్మిషన్లు పూర్తి కాగానే క్లాసులు ప్రారంభించాలని తెలిపారు. వైద్య కళాశాల అధ్యాపకులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం రామప్ప కాలనిలో మోడికల్ కళాశాల విద్యార్థుల కోసం కేటాయించిన క్వార్టర్లును సింగరేణి జియం తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిన్ టెండెంట్ నవీన్ కుమార్, సింగరేణి జి యం హబీబ్ హుస్సేన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరిధిలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, కుడా, టౌన్ ప్లానింగ్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ, కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎక్కడైతే చెరువులు, కుంటలు ఉన్నచోట్లా రెవెన్యూ, సాగునీటి పారుదల శాఖల అధికారులు కూడా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలలో డీపీవో చర్యలు చేపట్టాలన్నారు. విస్తీర్ణం ప్రకారం చెరువులు, కుంటలకు సంబంధించిన భూములకు హద్దులను ఏర్పాటు చేయాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపట్టనున్న జంక్షన్, సుందరీకరణ పనులకు సంబంధించిన వివిధ అంశాలను కుడా, ఆర్టీసీ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, డీపీవో లక్ష్మీ రమాకాంత్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ నోడల్ అధికారి శంకర్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఇంచార్జి సీపీవో రవీందర్ రాడెకర్, ఈఈ రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**– సగటు నాణ్యతా ప్రమాణాలు తప్పకుండ కలిగి ఉండాలి**

**– కొనుగోలు చెల్లింపులకి ఆధార్ అనుసంధానం**

**– రైతుల సౌకర్యర్థం పత్తి కొనుగోలు సేవలకై 8897281111 వాట్సాప్ నెంబర్**



జనగామ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): పత్తి కొనుగోలు సంబంధించి గురువారం మినీ కాన్ఫెరెన్స్ హల్ లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా 1,25,925 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 1,00,740.55 టన్నుల దిగుబడి అంచనా వేయడం జరిగిందని ఇందుకు తగ్గట్టుగా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోలు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 10 జిన్నింగ్ మిల్లులో తేదీ 18.10.2024 నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం గా కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు. రైతులందరూ 8 శాతానికి పత్తి తేమ ఉ ండేలాగా చూసుకొని తీసుకువచ్చి మద్దతు ధర రూ. 7,521/- పొందాలని తెలియజేశారు. 8 శాతం నుండి తేమ శాతం పెరిగిన ప్రతి ఒక్క శాతానికి ఒక శాతం చొప్పున ధర తగ్గుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించి సరైన తేమ శాతంతో పత్తిని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈసారి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వాట్సాప్ చాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. 88972 81111 నెంబర్ ను మొబైల్లో సేవ్ చేసుకొని hi అని టైప్ చేయడం ద్వారా కాటన్ అమ్మకం, అర్హత, తక్పట్టి వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లో వేచి ఉండే సమయం వంటి వివరాల్లో తెలుసుకోవచ్చన్నారు. సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని ఆధార్ ప్రామాణికత ఉండే విధంగా ముందుగానే సరిచూసుకొని రావాలన్నారు. పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని రైతులు తమ ఆధార్కు అనుసంధానమైనటువంటి బ్యాంకు ఖాతా యాక్టివ్గా ఉండేలా చూసుకోవలన్నారు. తూనికలు,కొలతలు శాఖ అధికారులను జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపార. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,

జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ఎలక్ట్రిసిటీ SE వేణు మాధవ్, జిల్లా రవాణా శాఖ అధికారి M.A ఖలీల్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీరాములు, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, AMC సెక్రటరీ లు, జీన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పారచాలి



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రతి మండలం పరిధిలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివరాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎంలు, వీవోఏలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ డేటా ఎంట్రీ పక్కాగా చేయాలన్నారు. ప్రతి రోజు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం వివరాలను కరెక్టా నమోదు చేయాలన్నారు. ఒకవేళ ఒకదానికి బదులుగా మరొకటి నమోదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగేటట్టు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏపీఎంలు పాటించాల్సిన విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, పౌర సరఫరాల మేనేజర్ మహేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రంధాలయానికి రాష్ట్రస్థాయి గుర్తింపును తీసుకొస్తాం

**ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి గ్రంథాలయంకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎంపికైన గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తిలో ఉన్నటువంటి గ్రంథాలయా అభివృద్ధి కొరకు కోటి రూపాయలు స్టఫాడ్ ఫండ్స్ ను కేటాయించామన్నారు. రెండు రోజులలో ప్రొసీడింగ్ కాపీని గ్రంథాలయ చైర్మన్ కు అందజేస్తామన్ని అన్నారు. గ్రంథాలయంలో ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చూస్తాం అని హామీ ఇచ్చారు.

# ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- పిడిఎస్ షాప్ లను తనిఖీ చేయాలి
- సివిల్ రైట్స్ డే ని తప్పనిసరిగా నిర్వహించాలి
- ఇసుక అక్రమ రవాణా పైన తహసీల్దార్ లు దృష్టి పెట్టాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ జిల్లా, అక్టోబర్ 17 (తీన్మార్ న్యూస్): రెవెన్యూకి సంబందించిన వివిధ అంశాల పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్ని మండలాల తహసీల్దార్ లతో గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా నిర్దేశిత సమయంలో జారిచేయాలన్నారు. పిడిఎస్ షాప్ లను ఎప్పటికప్పుడు తహసీల్దార్ లు తనిఖీ లు చేయాలన్నార. ప్రతీ నెల మొదటి వారంలోగ తనిఖీలు పూర్తవాలన్నారు. ప్రతీ రేషన్ షాప్ లో సూచిక బోర్డు ఉండేలా చూడాలన్నారు. ప్రతీ నెల చివరి వారం లో సివిల్ రైట్స్ డే ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా పైన తహసీల్దార్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు ఇసుక అక్రమ రవాణా కాకుండా పర్యవేక్షించాలన్నారు. తహసీల్దార్ల అనుమతి ఉంటేనే ఇసుక రవాణా జరగాలన్నారు. గ్రామ సభ లు పెట్టి ప్రజలకు చైతన్యం కలిగించాలని ఇసుక అక్రమ రవాణా అవుతుందని ప్రజలకి తెలిస్తే వెంటనే సమాచారం అందించేందుకు వీలుగా వారికి ఫోన్ నెంబర్ ఇవ్వాలన్నారు. అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు ప్రత్యేకంగా ఈసారి సన్నరకం ధాన్యానికి కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినందున అందులో అన్ని రకాల యంత్రాలు, పరికరాలు ఉన్నాయా, లెవా అని మానీటరింగ్ చేయాలన్నారు

రైతులకి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జనగాం ఆర్డివో కొమురయ్య, కలెక్టరెట్ AO, అన్ని మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు

# ఆకాశంలో అరుదైన ఖగోళ అద్భుతం..

### మరో 80 వేల ఏళ్ల వరకు తిరిగిరాదు

అద్భుత ఖగోళ దృశ్యాలను వీక్షించేందుకు ఆసక్తిని కనబరిచే భారత ఔత్సాహికులకు గుడ్‌న్యూస్.మరో అరుదైన ఖగోళ దృశ్యం వినీలాకాశంలో కనువిందు చేస్తోంది. జనవరి 2023లో గుర్తించి సీ/2023 ఏ3 అనే తోకచుక్క ప్రస్తుతం భారత్ నుంచి కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా ఔత్సాహికులు దీనిని సాధారణ కళ్లతో వీక్షించవచ్చునని, మసకబారిన బంతిలా కనిపిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే టెలిస్కోప్‌తో చూస్తే మరింత స్పష్టంగా కనిపిస్తుందని సూచించారు. సీ/2023 ఏ3 తోకచుక్క సెప్టెంబరు 28, 2024న సూర్యుడికి దగ్గరగా చేరింది. ఆ రోజు నుంచి సూర్యుడికి దూరంగా కదులడం ప్రారంభిం చింది. అందుకే ప్రస్తుతం భూమి నుంచి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ తోకచుక్క అరుదైన ఖగోళ ఘట్టమని, మరో 80,000 సంవత్సరాల వరకు ఇది కనిపించదని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత దశాబ్దకాలంలో ఇదే అత్యంత ప్రకాశవంతమైన తోకచుక్క అని పేర్కొన్నారు. భారతదేశం అంతటా ఈ తోకచుక్క కనిపిస్తోంది. అక్టోబర్ 14-24 మధ్య ఇది మరింత ఎక్కువ స్పష్టంగా కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు సూర్యోదయానికి ముందు తెల్లవారుజాము సమయం ఉత్తమమని శాస్త్రవేత్తలు సూచించారు.

# ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై,నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలిఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ అధికారుల,సిబ్బంది పని తీరు భేష్..ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, గ్రామాల్లో విజబుల్ పోలీసింగ్, నేరాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ కార్యాలయం, ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఈరోజు వార్షిక తనిఖీలో భాగంగా ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ కార్యాలయం తనిఖీ చేసి సర్కిల్ పరిదిలో నమోదు అవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో సిడి ఫైల్స్, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించి, కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయాఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ , వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివోల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. ఎస్పీ వెంట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, ట్రైని ఎస్ఐ రాహుల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు

# బీరు బాటిల్ లో మందు పాతర

ఖమ్మం: తమను వేటాడుతున్న భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు భారీ ప్లాన్ చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా.. బీరు సీసాలో మందుపాతరను అమర్చారు. భద్రతా బలగాలు ముందే గుర్తించడంతో ప్రమాదం తప్పింది. పూసుగుప్ప అడవుల్లో ఈ ఘటన జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టులు భారీ ప్లాన్ వేశారు. భద్రతా బలగాలే లక్ష్యంగా బీరు సీసాలో మందుపాతలను అమర్చారు. మూడుచోట్ల అమర్చిన మందుపాతరలను భద్రతా బలగాలు గుర్తించాయి. బీరు సీసాల్లో ఇంప్రూవైజ్డ్ ఎక్సప్లోజివ్ డివైజ్ (ఐఈడీ) లను అమర్చారు. సీఆర్పీఎఫ్-81 బలగాలు కూంబింగ్ చేస్తున్న సమయంలో ఇవి కనిపించాయి. వీటిని జాగ్రత్తగా వెలికితీసి పేల్చేశారు. స్థానిక సీఐ రాజువర్మ వీటి గురించి భద్రతా బలగాలతో చర్చించారు.మావోయిస్టులపై దాడులతోపాటు.. లొంగుబాటును ప్రోత్సహించేందుకు కేంద్రం ఆలోచన చేస్తోంది. మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా అందుగులు వేస్తోంది. ఇందుకు ఉమ్మడి ఏపీలో అనుసరించిన విధానాలపై అధ్యయం చేయించే యోచన కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతి చర్చలు జరిగాయి.గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మావోయిస్టు కార్యాకలాపాలు సాగేవి. కానీ.. ప్రస్తుతం ఒక్క ఛత్తీస్‌ఘడ్‌లోనే వీరి ఉనికి గట్టిగా ఉన్నట్టు కేంద్రం ఒక అంచనాకు వచ్చింది. ఈ నేపథ్యంలో.. ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంపై భద్రతా బలగాలు ఫోకస్ పెట్టాయి. ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసుకొని వేట కొనసాగిస్తున్నాయి.దండకారణ్యంలో భద్రతా బలగాలు ఇప్పటికే 47 క్యాంపులు ఏర్పాటు చేశాయి. మరో 16 క్యాంపులు పెట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. ఈ క్యాంపుల ద్వారా జరిపిన ఆపరేషన్లలో ఇప్పటివరకు 230 మంది మావోయిస్టులు చనిపోయారు. 812 మంది అరెస్టయ్యారు. 723 మంది లొంగిపోయారు. ఈ ఒక్క ఏడాది కాలంలోనే ఏకంగా 1765 మంది మావోయిస్టులు తగ్గిపోయారు.ఒక్క ఏడాదిలోనే 1765 మంది బలం తగ్గడంతో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గాయని తెలుస్తోంది. అయితే.. కేవలం దండకారణ్యంలో మాత్రం వీరి కార్యకలాపాలు సాగుతున్నాయి. దీంతో బలం తక్కువగా ఉన్న నేపథ్యంలో.. ఈజీగా వారిపై పైచేయి సాధించవచ్చనే అభిప్రాయంలో భద్రతా బలగాలు ఉన్నాయి. అందుకే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసుకుంటూ దూసుకెళ్తున్నాయి. వీరిని ఎదుర్కొవడానికి మావోయిస్టులు కూడా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

# వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాలపై వినియోగదారుల చైతన్య కార్యక్రమాలు

### వినియోగదారుల మండలి జాతీయ ప్రదాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి

హైదరాబాద్: అంతర్జాతీయ ఆహార దినోత్సవం సందర్భంగా వినియోగదారుల మండలి ఆద్వర్యం లో వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాలపై తేది 14-10-2024 నుండి తేది 16-11-2024 వరకు (33) రోజులు, తెలంగాణా లోని (33) జిల్లాల్లో వినియోగదారుల చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వినియోగదారుల మండలి జాతీయ ప్రదాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి తెలిపారు. బుదవారం మిడియా సమావేశం లో మాట్లాడుతూవినియోగదారుల సమస్యలపై బుదవారం వినియోగదారుల రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతినిధులు హైదరాబాద్, గాంధీ నగర్ ( గోల్కొండ చౌరస్తా లోని లీగల్ మెట్రాలజి హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ కంట్రోలర్ యస్. రాజేశ్వర్ కలిసి, రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సమస్య లపై చర్చించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, నల్గొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ కై లీగల్ మెట్రాలజి తరపున అన్ని చర్యలు చేపడతామని అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ వినియోగదారుల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో వినియోగదారుల ప్రతినిధులు పల్లె పాడు దామోదర్, మొగిలి చర్ల సుదర్శన్, శంకర్ లాల్ చౌరాసియా, కాసు విశ్వేధర్ రాజు, ఎ. శివ పార్వతి, పెండోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్ లు పాల్గొన్నారు..

# తొలిసారిగా ప్రభుత్వాస్పత్రుల్లో ఐవీఎఫ్ సేవలు

- వంద జంటల్లో 30 జంటలకు సంతానలేమి సమస్యలు
- మారిన జీవనశైలితో స్త్రీ, పురుషుల్లో పెరుగుతున్న ఇబ్బందులు




హైదరాబాద్: రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వ దవాఖానాల్లో ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గాంధీ హాస్పిటల్‌లోని ఫర్టిలిటీ సెంటర్‌లో ఐవీఎఫ్ సౌకర్యాన్ని వైద్యారోగ్యశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ ఫర్టిలిటీ సెంటర్లను, ఐవీఎఫ్ సేవలను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు ఇది ఓ రకంగా భారీ శుభవార్త అని డాక్టర్లు చెబుతున్నారు. లక్షల రూపాయలు ఖర్చయ్యే ఐవీఎఫ్ సేవలు, ఉచితంగా అందనుండడమే ఇందుకు కారణం అంటున్నారు. రాష్ట్రంలో యువతకు సంతాన సమస్యలు పెద్ద తలనొప్పిగా మారాయి. ప్రతి వంద జంటల్లో 30 నుంచి 40 జంటలు ఏదో ఒక స్థాయి ఇన్‌ఫర్టిలిటీ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ దవాఖాన్లలో ఇన్‌ఫర్టిలిటీకి ట్రీట్‌మెంట్ అందించే సౌకర్యాలు లేకపోవడం, ప్రయివేటు హాస్పిటళ్లలో రూ.లక్షల్లో చార్జీలు వసూలు చేస్తుండడంతో ఎంతో మంది మానసికంగా, ఆర్థికంగా కుంగిపోతున్నారు. మారిన జీవనశైలితో ఆడ, మగ ఇద్దరిలోనూ ఇన్‌ఫర్టిలిటీ ప్రాబ్లమ్స్ పెరిగాయి. పిల్లలు పుట్టకపోవడంతో కొత్త జంటలు మానసిక వేదనను అనుభవిస్తున్నాయి. ఈ సమస్య తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ దవాఖాన్లలో ఫర్టిలిటీ సెంటర్లు పెడుతామని 2017లో గత ప్రభుత్వం ప్రకటించింది. 2023 వరకూ ఒక్క గాంధీలో మాత్రమే ఫర్టిలిటీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఐవీఎఫ్ చేయడానికి కావాల్సిన రీఏజెంట్స్, మెడిసిన్ ఇవ్వకపోవడం, ఎంబ్రయాలజిస్ట్‌ను నియమించలేదు. దీంతో ఈ సెంటర్ ఒక్కరికి కూడా ఐవీఎఫ్ చేయలేకపోయింది. నెల రోజుల క్రితం గాంధీ హాస్పిటల్‌లో పర్యటించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా దృష్టికి అధికారులు ఈ విషయాన్ని తీసుకొచ్చారు. దీంతో ఆయన ఎంబ్రయాలజిస్ట్‌ను నియమించాలనీ, అవసరమైన పరికరాలు, ఔషధాలు కొనుగోలు చేయాలని హెల్త్ సెక్రెటరీని ఆదేశించారు. అంతేకాదు, సమస్య తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గాంధీతో పాటు పేట్లబుర్జు హాస్పిటల్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లా కేంద్రాల్లోని హాస్పిటళ్లలోనూ సెంటర్ల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ సెంటర్లు ప్రారంభించాక, మిగిలిన ఉమ్మడి జిల్లా కేంద్రాలకూ ఫర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలను విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉందని అధికారులు చెబుతున్నారు.

కనీసం ఏడాది పాటు లైంగిక జీవితం గడిపినా, గర్భం దాల్చకపోతే ఇన్‌ఫర్టిలిటీ సమస్య ఉన్నట్టుగా డాక్టర్లు చెబుతున్నారు. మన దేశంలో ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. దంపతులపై ఇది సామాజికంగానే కాకుండా ఆర్థికంగా కూడా ప్రభావం చూపుతోంది. అయితే, ఇంతకుముందు సంతానలేమి సమస్యకు మహిళలను మాత్రమే కారణంగా చూసేవారనీ, పెరిగిన అవగాహన కారణంగా సమస్య ఎవరిలో ఉందో తెలుసుకోవడం కోసం ప్రస్తుతం పురుషులు కూడా ముందుకు వస్తున్నారని డాక్టర్లు చెబుతున్నారు. జనాలకు ఉన్న ఈ సమస్య ప్రయివేటు ఫర్టిలిటీ సెంటర్ల దోపిడీకి ఆసరాగా మారి వారికి కాసులవర్షం కురిపిస్తున్నది. ప్రభుత్వ దవాఖాన్లలో అసలు ఫర్టిలిటీ చికిత్స అందుబాటులో లేకపోవడం వీరికి మరింత కలిసొచ్చింది. ఫర్టిలిటీ ట్రీట్‌మెంట్ పేరిట ప్రత్యేక ప్యాకేజీలు పెట్టి మరీ బాధితుల వద్ద రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. రూ.50 నుంచి 80 వేల ఖరీదులో పూర్తయ్యే ఐవీఎఫ్ చికిత్సకు, రూ.3 నుంచి 6 లక్షలు చార్జ్ చేస్తున్నారు. ఇంత ఖర్చు చేస్తున్నా, సగం మందికి ఫలితం దక్కడం లేదని తెలుస్తున్నది.. అయినప్పటికీ ప్రయివేటు హాస్పిటళ్లు మార్కెటింగ్ ట్రిక్స్‌తో బాధిత దంపతులను మభ్యపెట్టి లక్షల్లో దండుకుంటున్నాయి. ఈ దందాపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# సమగ్ర కులగణనకు కసరత్తు..!

### ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు..

హైదరాబాద్: సమగ్ర కులగణన చేపట్టేందుకు జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు వెలువడనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ క్రతువును రెండు నెలల్లో పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ దిశగా మూడు జిల్లాల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో గత భారాస ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని గత కొన్నాళ్ల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పదేళ్ల అనంతరం మరోసారి సమగ్ర కులగణన చేపట్టనుండటం విశేషం.

సమగ్ర వివరాల సేకరణ

కులగణనలో క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి కుటుంబం కులంతో పాటు వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు, విద్యా, ఉద్యోగం తదితర పరిస్థితులను సేకరించనున్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి సమగ్ర నివేదికను జిల్లాల వారీగా ప్రభుత్వానికి నివేదించనున్నారు. బీసీల్లోని ఉపకులాలను సైతం ఈ సర్వేలో పొందుపరచనున్నారు. దీని ద్వారానే రానున్న పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీల కోటాను నిర్ధారించనున్నారు.

రాజకీయ అవకాశాలు లభిస్తాయని

ప్రస్తుతం మూడు జిల్లాల్లోనూ మొత్తం జనాభాలో సుమారు 52 శాతం బీసీ జనాభా ఉంది. ఉమ్మడి జిల్లాలో అనాదిగా ఆధిపత్య వర్గాల అండ లేకపోవడంతో బీసీలకు రాజకీయంగా సరైన ప్రాధాన్యం దక్కడం లేదని ఏళ్ల నుంచి ఆయా సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ సర్వే ద్వారా బీసీ లెక్క తేలితే దాని ఆధారంగా రాజకీయ అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నోడల్ ఏజెన్సీగా ఉన్న ప్రణాళిక శాఖలో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఈ సర్వే జరిగే రెండు నెలల పాటు ఇతర శాఖల నుంచి పలువురిని డిప్యుటేషన్ మీద తీసుకోనున్నట్లు తెలిసింది. సర్కారు నుంచి మార్గదర్శకాలు విడుదలైన వెంటనే క్షేత్రస్థాయిలో పని మొదలుపెట్టాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

# అక్రమ సంబంధానికి చిన్నారి బలి

కుత్బుల్లాపూర్: ఓ వివాహిత మీద కన్నేసిన దుర్మార్గుడు తనకు అడొస్తుందనే ఉద్దేశంతో ఏడేళ్ల బాలికను కిరాత కంగా హతమార్చాడు. హైదరాబాద్లోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో దసరా రోజు జరిగిన ఈ దారుణం చోటు చేసుకుంది. ఆదిలా బాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిశ్రమ్ ప్రభాకర్ (40) ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. కూలి పనులు చేసుకునే అతను, పాటగూడ గ్రామానికే చెందిన ఇద్దరు కుమార్తె లున్న మహిళతో కలిసి కుత్బుల్లాపూర్ పరిధి సూరారం జీవన్ జ్యోతినగర్ లో ఉంటున్నాడు. ఆమె పెద్ద కుమార్తెకు ఏడేళ్లు. ప్రభాకర్ కు తన ప్రాంతానికే చెందిన తిరుపతితో పరిచయం ఏర్పడింది. ప్రభాకర్ ఇంట్లో తరచూ ఇద్దరూ మద్యం తాగేవారు. ఆ క్రమంలో మహిళపై కన్నేసిన తిరుపతి.. ప్రభాక ర్ తోపాటు ఇద్దరు పిల్లల అడ్డు తొలగించుకుంటే ఆమెను సొంతం చేసుకోవచ్చని పథకం వేశాడని తెలిపారు పోలీసులు. ఈ క్రమంలో ఈ నెల 12న ఉదయం ఆమె పెద్ద కుమార్తెను ద్విచక్ర వాహనంలో తన ఇంటికి తీసు కెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి తీసుకొచ్చి వది లేశాడు. సాయంత్రం 5 గంటల సమయంలో ప్రభాకర్ ఇంటి వద్ద ఎవరూ లేని సమయం చూసి బాలికను మళ్లీ తీసుకెళ్లాడు. పొద్దుపోయే వరకూ ద్విచక్రవాహ నంపై తిప్పుతూ.. చీకటిపడ్డాక మేడ్చల్ పోలిస్ స్టేషన్ పరిధి బాసరగడి గ్రామం దగ్గర కత్తితో గొంతు కోసి,కడుపులో పొడిచి చంపే శాడు. బాలిక మరణించినట్లు నిర్ధారించుకున్నాక గోనె సంచిలో మూటకట్టి.. అక్కడికి సమీపంలోని అటవీ ప్రాంతంలో విసిరేశాడు.సూరారం పోలీస్ స్టేషన్ లో బాలిక అదృశ్యమైనట్టు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యా దుతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలించారు. తిరుపతి చిన్నారిని ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. అప్పట్నుంచి అజ్ఞా తంలో ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. చిన్నారిని హత్య చేసినట్టు నిందితుడు అంగీకరించడంతో, మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.నిందుతుడు తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని,సూరారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్ రెడ్డి.

# జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలను నియమించాలి

హైదరాబాద్: జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొడుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమిషనర్ హనుమంతరావును కలసి వినతి పత్రం సమర్పించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాలలో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# హైడ్రా కారణంగా భయానక వాతావారణం

హైదరాబాద్: తెలంగాణ భవన్ లో నగర ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలతో మూసీ ప్రాజెక్టు పైన కేటీఆర్ సమావేశం నిర్వహించారు. తరువాత మీడియాతో మాట్లాడారు.
కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాల కారణంగా హైదరాబాద్ లో పేదలు దిగువ మధ్యతరగతి ప్రజలు సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రభుత్వం ఆనాలోచితంగా, ప్రణాళిక లేకుండా పేదలకు ఎవరూ అండగా లేరన్నట్లుగా దూకుడుగా వారి మీదకు వెళ్తోంది. మోడీ నోట్ల రద్దు చేసినప్పుడు ఏ విధంగా రకరకాల కారణాలు మారుస్తూ చెప్పారో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతి అవలంభిస్తోంది. ఒక రోజు మూసీ సుందరీకరణ అంటారు. ఒక రోజు నల్గొండకు నీళ్లు అంటారు. ఒక రోజు రూ. లక్షా 50 వేల కోట్లు ఎక్కడివి అంటారు. ఒక రోజు డీపీఆర్ లేనే లేదంటారని అన్నారు. ఒక ప్రణాళిక, ఆలోచన లేకుండా ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వమే 50 ఏళ్ల క్రితమే పర్మిషన్లు ఇచ్చి ఇప్పుడు వాటిని కూలగొడతామని దుందుడుకుగా పోతామంటే కుదరదు. హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ విషయంలో ఒక భయానక వాతావారణాన్ని సృష్టించారు. హైడ్రాను పెద్ద, పెద్ద బిల్డర్లను బెదిరించేందుకే ఉపయోగిస్తున్నారని మేము నమ్ముతున్నాం. మూసీ పేరిట ఏ విధంగా లూటీ చేస్తున్నారో ప్రజల దృష్టికి తీసుకెళ్తాం. మూసీ కి సంబంధించి 100 శాతం మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను మేము రూ. 4 వేల కోట్లతో నిర్మించామని అన్నారు.
మూసీ శుద్ధి మేము చేశాం. దీంతో ఇక నల్గొండ జిల్లాకు వెళ్లే నీళ్లన్ని శుద్ధి చేసిన నీళ్లే వెళ్తాయి. దాని కోసం కొత్తగా ఖర్చు చేయాల్సిన పని లేదు. కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేట్ కు నీళ్లు తెచ్చేందుకు 11 వందల కోట్లు ఖర్చు చేయాలని మేము నిర్ణయం తీసుకున్నాం. ఇక రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. నల్గొండకు మంచి నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు మేము చేశాం. ఇక నల్గొండ కు నీళ్లు ఇచ్చే ఇష్టం లేదా అంటూ ముఖ్యమంత్రి గారు ఆరోపణలు చేయాల్సిన అవసరం లేదు. గతంలోనే మేము మూసీ సుందరీకరణ చేపట్టాలని సుధీర్ రెడ్డి ఛైర్మన్ గా ప్రయత్నం చేశాం. కానీ గరీబోళ్లకు అన్యాయం జరుగుతదంటే ఆ ప్రాజెక్ట్ వద్దని కేసీఆర్ చెప్పారు. మానవీయ ముఖ్యమంత్రి ఉంటే ఆ విధంగా నిర్ణయాలు ఉంటాయి. మూసీ సుందరీకరణ మేము కూడా చేశాం. కానీ ఒక్క పేదవాడి కడుపు కూడా కొట్టలేదు. మూసీ సుందరీకరణకు రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకో చెప్పాలి. 50 ఏళ్ల క్రితం పట్టాలిచ్చిన వారిని హైడ్రా పేరుతో కూల్చివేస్తామంటే కుదరదు, మీరు చేసిన తప్పునకు పేదలను బలి చేస్తారా? మీరే పట్టాలిచ్చి మీరే కూలగొడుతారా అని ప్రశ్నించారు. పేదలకు ఎవరు దిక్కు లేరన్నట్లుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు. హైదరాబాద్ లోని పేదలకు బీఆర్ఎస్ రక్షణ కవచంగా ఉంటుంది. రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డుగా మా నాయకులు ఉంటారు. మేము నిర్మించిన అన్ని ఎస్టీపీలను కూడా మా ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటిస్తామని అన్నారు.
మా ప్రభుత్వం ఉన్నప్పుడు నాలా డెవలప్ మెంట్ కార్యక్రమం తీసుకున్నాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలను కూడా సందర్శిస్తాం. హైడ్రా పేరుతో ప్రభుత్వం భయపెడుతున్న అన్ని ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు మేము భరోసా ఇస్తాం. అదే విధంగా ప్రభుత్వం చట్టాన్ని గౌరవించకపోతే మేము న్యాయపరంగా కూడా పోరాటం చేస్తాం. ఆర్ఎస్ లీగల్ సెల్ కు దాదాపు 450 మంది వచ్చి అండగా ఉండాలని కోరారు. మా పార్టీ లీగల్ సెల్ ను మరింత బలోపేతం చేస్తాం. లీగల్ సెల్ వాళ్లు చాలా కష్టపడి పనిచేస్తున్నారు. వారికి అభినందనలు. ఈ ప్రభుత్వం చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రజలను కబ్జాదారులు అంటున్న విధానాన్ని ఎండగడతాం, హైడ్రా కారణంగా భయానక వాతావారణం వచ్చింది. మొన్న హైడ్రా పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం నాయకులే కొట్టుకున్నారు.
ఈ ప్రభుత్వ దిక్కుమాలిన పాలన కారణంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది. మాకు అప్పు పుట్టటం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అంటున్నారు. మీ ముఖ్యమంత్రే దివాళా కోరు మాటలు మాట్లాడితే అప్పులు ఎలా పుడుతాయి. నిర్మాణం కాదు విధ్వంసం చేస్తామంటే ఇలాంటి పరిస్థితే ఉంటుంది. బీజేపీ నాయకుల కన్నా ఎక్కువగా రేవంత్ రెడ్డి దేశ రక్షణ గురించి మాట్లాడుతున్నాడు. ఆయన మాటలు ఆశ్చర్యంగా అనిపించాయి. దేశ రక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది. ఏ మూసీ సుందరీకరణ అంటున్నావో, అదే ప్రాంతంలో 12 లక్షల చెట్లు నరికివేసి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఎలా న్యాయం చేస్తారు. గంగా నది పుట్టిన గంగోత్రి వద్ద 150 కిలోమీటర్లు ఎకో సెన్సిటివ్ జోన్ అంట. మరి మూసీకి కనీసం 10 కిలోమీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్ లేదా? మేమే కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లై ఓవర్లు కట్టాలని అనుకున్నాం. పర్యావరణం దెబ్బతింటుందంటే ఆ ప్రతిపాదనలను విరమించుకున్నాం. 2017 లో రాడార్ నిర్మాణం కోసం జీవో ఇచ్చినప్పటికీ పర్యావరణం దెబ్బ తింటుందంటే మేము ఆ జీవో ను తొక్కి పెట్టామని అన్నారు.
మేము జీవో ఇచ్చామని చెబుతున్నావ్. మేము చేసిన పనులన్నీ చేస్తున్నావా? రైతు బంధు, 24 గంటల కరెంట్, ఫించన్, పాలమూరు ఎత్తిపోతల మేము చేశాం. మరి నువ్వు వాటిని చేస్తున్నావా? మేము పర్యావరణ రక్షణ కోసం పనిచేశాం కాబట్టే ఇచ్చిన జీవోలను నిలిపివేశాం. రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీని ఒక్క మాట అనాలంటే దడ. అందుకే మనకు కేంద్ర బడ్జెట్ లో అన్యాయం జరిగినప్పటికీ అసెంబ్లీలో ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు.
జనవాసాలు లేని చోట పెట్టే రాడార్ కేంద్రాన్ని?తెలంగాణలో ఎందుకు పెట్టినట్లు? మూసీని పురిట్లోనే ఆగం చేసి కింద మాత్రం మంచి చేస్తామంటే ఎవరూ నమ్ముతారు. హైదరాబాద్ లో ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మా నాయకులంతా కలసికట్టుగా కదులుతాం. ప్రజలకు ఏమైనా ఇబ్బంది వస్తే మా ప్రజాప్రతినిధులను కలవండి. లేదంటే తెలంగాణ భవన్ కు రండి. మీకు న్యాయం తప్పకుండా జరగుతుంది. మా ఫార్మ్ హౌస్ లు చట్ట విరుద్ధంగా ఉంటే వాటిని కొట్టేయండి. మా ఫార్మ్ హౌస్ లు కూలగొడితే నీకు రాక్షస ఆనందం వస్తదంటే కూలగొట్టు. కానీ పేద ప్రజల జోలికి వెళ్లకు. పేద ప్రజలను ఆగం చేస్తామంటే వారి ఇళ్లు కూలగొడతామంటే ఊరుకోం, మేము అధికారంలోకి వచ్చే నాటికి ఉన్న బకాయి ఫీజు రీయింబర్స్ మెంట్ 2 వేల కోట్లను చెల్లించాం. ప్రభుత్వం అనేది కంటిన్యూ ప్రాసెస్. గత ప్రభుత్వ బకాయిలను చెల్లించాలి. రూ. 650 కోట్లు ఇస్తే సరిపోతుందని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తే దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుంది. గత ప్రభుత్వాలు బకాయిలు పెడితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు కట్టాల్సిందే. అది నెక్ట్స్ మేము అధికారంలోకి వచ్చినా తప్పదని అన్నారు.
రేవంత్ రెడ్డి 10 నెలల్లో 80 వేల కోట్ల అప్పు చేశారు. ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా చేపట్టలేదు. మరి అంత డబ్బు ఎక్కడికి పోయింది. మన రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లేస్ స్టేట్. మనం అన్ని కట్టిన తర్వాత కూడా మిగులు ఉందని భట్టి చెప్పారు. మరీ ఎందుకు ఇంత పెద్ద ఎత్తున అప్పు చేశారో చెప్పాలి. హైడ్రా, మూసీ పేరుతో సృష్టిస్తున్న భయాకన వాతావారణం నుంచి ప్రజలను రక్షించేందుకు బీఆర్ఎస్ కదులుతోంది. త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని అన్నారు.

# చెన్నైని దంచి కొడుతున్న వానలు

చెన్నై: తమిళనాడులోనూ వర్షాలు దంచి కొడుతున్నాయి. ముఖ్యంగా చెన్నైలో వర్షాల కాలంగా నగరం మొత్తం ఎక్కడ చూసినా నీరు కనిపిస్తోంది. అత్యంత పోష్ ఏరియాగా చెప్పుకునే పోయెస్ గార్డెన్‌లో కూడా నీళ్లు నిలబడిపోతున్నాయి. రజనీకాంత్ ఇంట్లోకి నీరు చేరిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోయెస్ గార్డెన్‌లోనే నివాసం ఉండే కస్తూరీ కూడా తన పరిస్థితిని వివరిస్తూ ట్వీట్ చేశారు. చెన్నై నగరాన్ని రెండు రోజుల నుంచి వర్షం వదిలి పెట్టడం లేదు. చెన్నైలో ఏకంగా 10 సెం.మీ కంటే ఎక్కవ వర్షపాతం నమోదు అయినట్లుగా ప్రభుత్వం ప్రకటించారు. మెట్రో పనుల కారణంగా నగరంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో మురుగు నూ?రు అంతా రోడ్లపై పారుతోంది. ఉత్తర చెన్నైలోని అత్యధిక ప్రాంతాలు మంగళవారం నుంచి ఇంకా నీటిలో మునిగి ఉన్నాయి. భారీ వర్షాల కారణంగా రైళ్లు, బస్సులు, విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్నింటిని రద్దు చేయగా..మరికొన్నింటిని వాయిదా వేశారు.చెన్నైలు సెంట్రల్ నుంచి బయలుదేరాల్సిన ఐదు రైళ్లు రద్దు చేశారు. సత్యభామ యూనివర్శిటీ మునిగిపోవడంతో విద్యార్థులు బయటకు వెళ్లిపోయారు. అల్పపీడనం తీరం చేరుకోవడంతో చెన్నై నగరానికి హై అలర్ట్ ప్రకటించారు. భారీ వర్ష సూచన కారణంగా ప్రైవేట్ ఐటీ కంపెనీలు అక్టోంబర్ 18 వరకు ఇంటి నుంచి పనిచేయాలని ఉద్యోగులకు సూచించాలని సీఎం ఎంకే స్టాలిన్ ఐటీ కంపెనీలకు పిలుపునిచ్చారు.

# ప్రజా పాలన అంటే ఇదేనా?

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్...

జగిత్యాల: రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు అరవై శాతం అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల యజమానులకు అద్దె బకాయిలు చెల్లించడంలో విఫలం అయినందున విసుగెత్తిన పాఠశాల భవనాల యజమానులు తాళాలు వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా ? ప్రజాపాలన అంటే ఇదేనా? అంటూ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపల్లి సత్యమ్ విమర్శించారు. గురుకుల పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకుండా పురుగుల అన్నం తిని వందలాది మంది విద్యార్థులు అస్వస్థత గురైతే నీటి సౌకర్యం లేక విద్యార్థులు స్నానాలు చేయకుండా నీటి ట్యాంకులు పరిశుభ్రంగా లేక పాకురుపట్టిన నీటితో స్నానం చేసి విద్యార్థులు అంటువ్యాధులకు గురైతే పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల పిచ్చి మొక్కలు మొలిచి విద్యార్థులు పాముకాటుకు గురైతే ఏనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇటీవలే జగిత్యాల జిల్లాలోని జిల్లాలోని పెద్దాపూర్, గొల్లపెల్లి గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిన్న విద్యార్థులు అస్వస్థత గురైతే తూ..తూ మంత్రంగా మంత్రులు పర్యటించారే తప్ప ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం గురుకుల పాఠశాలలను భ్రష్టుపట్టించే పనిలో ఉందని విమర్శించారు.ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పల్లె మోహన్ రెడ్డి, పెంట నరేందర్, ఉపాధ్యక్షులు మంద భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కూడా రీజనల్ రింగ్ రోడ్డు

## స్వచ్ఛ భారత్ నిధులు పెంచాలి

## కేంద్ర మంత్రులను కోరిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

న్యూ ఢిల్లీ: రీజనల్ రింగ్ రోడ్డు గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కూడా నలభై కిలోమీటర్ల రేడియస్ లో నిర్మాణం చేపట్టాలని, బదితులలు నష్టపరిహారం పెంచాలని కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ గడ్కారీని కోరినట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. బుధవారం న్యూ ఢిల్లీ లోతెలన్గాన భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ తెలంగాణకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఎక్కువ కేటాయించాలని.. స్వచ్ఛ భారత నిధులు పెంచాలని..చెరువులు బాగు చేయడానికి నిధులు ఇవ్వాలని..స్ట్రాటజిక్ నాళా డెవలప్మెంట్ ప్రోగ్రాం కి నిధులు ఇవ్వాలని కొరినట్లు తెలిపారు.మన ప్రజలు ఇచ్చిన రిప్రజెంటేషన్లను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారు కానీ ఒక్క మంత్రి కూడా మాట్లాడటం లేదు ముఖం చాటేస్తున్నారు. ఏదన్నా అంటే ముఖ్యమంత్రిని కలవమంటున్నారు. అది అందరికీ సాధ్యమా ? అని ప్రశ్నించారు.
ఇప్పుడున్న ఓఆర్ఆర్ కి 40 కిలోమీటర్ల దూరంలో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్తున్నారు. కానీ గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కేవలం 28 కిలోమీటర్ల లోపే రీజినల్ రింగ్ రోడ్డును ఫామ్ చేస్తున్నారు. అక్కడ రైతాంగం ఇప్పటికే ప్రాజెక్టుల కోసం, కాలువల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం భూములు కోల్పోయాము, చివరికి అక్కడ వేస్తున్న కరెంటు లైన్ల కోసం కూడా భూములు ఇచ్చి ఉన్న భూమితో బ్రతుకుతున్నాము మమ్ముల్ని బికారీలను చేయవద్దు అని ఉద్యమం చేస్తున్నారు. కోటి రూపాయలు ఉన్న భూమికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం మాత్రమే ఇచ్చారు. మళ్లీ రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో తమను రోడ్డు మీద పదవేయవద్దని మా దగ్గరికి వచ్చి రిప్రజెంటేషన్ ఇస్తే..నితిన్ గడ్గరీ గారిని కలిసి వారి బాధను తెలియజేశాను. సంపూర్ణ నివేదిక అందిస్తాము. గడ్గరి గారు మీటింగ్ ఏర్పాటు చేసి దీనికి పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు.
కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ గారిని కలిశాము. గతంలో కేంద్రం 2 లక్షల 40 వేల ఇళ్లు ఇస్తే కెసిఆర్ ప్రభుత్వం వాటిని కట్టలేకపోయింది. కట్టిన వాటిని కూడా పంచ లేకపోయారు. పంచినవి కూడా స్థానికులకు కాకుండా వేరేవాళ్లకు ఇచ్చారనే అపవాదు ఉంది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఈ దఫా ఎక్కువ సంఖ్యలో రాష్ట్రానికి కేటాయించాలని, అది కూడా నిజమైన పేదవారికి దక్కేలా విధివిధానాలు ఉండాలని మంత్రి గారిని కోరాము. తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు.
మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో హైడ్రా పేరుతో వేలాదిమందికి నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్ లో వేలచెరువులు మాయమయ్యాయి. ఉన్న చెరువులు కూడా పర్యావరణ సంరక్షణకు విరుద్ధంగా మురికి కూపాలుగా మారాయి. డ్రైనేజీ నీళ్ళతో దుర్గంధపూరితంగా మారాయి. హైదరాబాద్ కు ఉన్నపేరు, గొప్పదనం కాపాడబడాలంటే ఆ చెరువులకు వచ్చే మురికినీళ్ళు డైవర్ట్ చేసి మంచినీటి చెరువులుగా మార్చేందుకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరాము. స్ట్రాటజిక్ నాళా డెవలప్మెంట్ ప్రోగ్రాం కి నిధులు ఇవ్వాలని కొరామన్నారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా అమృత్ నగరాలు, స్మార్ట్ సిటీస్ కింద నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరామన్నారు.కేంద్రం, రాష్ట్రప్రభుత్వానికి అన్నివిధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఢిల్లీలో ఒకటి మాట్లాడుతున్నారు గల్లీలో మరోటి మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన నిధులన్నీ ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. సెంట్రల్లీ స్పాన్సర్ స్కీమ్స్ కి రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన వాటా సకాలంలో జమ చేయకపోవడం వలన కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోతున్నాయి.ఈఖీఃఓ రుణాలు ఊఆఖ లో 25% దాటవద్దు అనే నిబంధన ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 50% దాటింది. అయినా కేంద్ర ప్రభుత్వాన్ని బధనం చేస్తున్నారు. ఇంతమంది ఎంపీలను గెలిపిస్తే ఏం చేశారని మా మీద ఆడిపోసుకుంటున్నారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమృత్ నగరాలు, స్మార్ట్ సిటీల కింద, హైవేలు, రైల్వే, అర్బన్ హౌసింగ్, అర్బన్ డెవలప్మెంట్ కింద వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తేనే ఆ మాత్రం సోకులు చేస్తున్నారు.. కానీ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు పెట్టే డబ్బులు లేవన్నారు. ఎస్సీ రెసిడెన్షియల్ స్కూలు, ఎస్టి రెసిడెన్షియల్ స్కూళ్లకు బిల్డింగ్ కట్టకపోవడం వల్ల అద్దె భవనాల్లో స్కూలు నడుస్తున్నాయి. వాటికి కిరాయి కట్టకపోవడం వల్ల వాటికి తాళాలు వేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో వంట సామాను పప్పులు ఉప్పులకు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల వారు సరఫరా చేయలేకపోతున్నారు. డైట్ చార్జీలు కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇది సిగ్గుచేటన్నారు.రేవంత్ రెడ్డి డాంబికాలు మాట్లాడటం బుల్డోజ్ చేసేలా మాట్లాడటం పక్కన పెట్టి, భూమ్మీదికి వచ్చి పేద పిల్లలు చదువుకునే రెసిడెన్షియల్ స్కూళ్లలో హాస్టల్స్ లో డైట్ చార్జీలు, కిరాయిలు వెంటనే చెల్లించి అవమానకర పరిస్థితులు లేకుండా చేసుకోవాలని సూచించారు.బ్యాంకు రుణాలు తీసుకొని బిల్డింగ్ కట్టుకున్న వాళ్ళు ప్రతినెలా ఇన్స్టాల్మెంట్ కట్టుకోవాలి కదా. సంవత్సరాల తరబడి కిరాయి ఇవ్వకపోవడం వల్ల వారు పడే ఆవేదనను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇంకా దబాయింపులతో, బెదిరింపులతో నడపలేరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డొల్లతనం దీనితో తేటతెల్లమైంది. మంత్రులు కోపానికి రావడం కాదు భూమికి వచ్చి ఎక్కడున్నాం అని తెలుసుకోవాలి.. ఏం చేయాలో ప్లాన్ చేసుకోవాలి. గత ప్రభుత్వం వారిని చూసైనా మీరు బుద్ధి తెచ్చుకోవాలి. ఇప్పటికే గురుకుల పాఠశాలలో నడుస్తున్నాయి ఇంటిగ్రేటెడ్ పేరుతో రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేమీ లేదు. కొత్తవి పెట్టుడు సరే ఉన్న స్కూళ్లను మూసి వేయవద్దని కోరుతున్నాను.వాటిలో సరిపోయే స్టాఫ్ ను, టీచర్లను, వార్డెన్లను ఇవ్వండి.తిండికే డబ్బులు ఇవ్వలేకపోతున్నారు మీరు బిల్డింగ్లు ఏం కడతారు.మాటలు కాదు చేతల్లో చూపించండి. ఈ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయింది, ఎక్కడ కూడా కొత్తగా నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవు. ప్రతి సంవత్సరం 15 నుంచి 20వేల కోట్ల రూపాయలు మౌలిక వసతుల కోసం ఖర్చు చేస్తారు. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు.

# హిందూవులు ఏకం కావాలి

సికింద్రాబాద్: దేవాలయాలపై దాడులు జరిగినప్పుడు అన్ని పార్టీలు అన్ని వర్గాల ప్రజలు స్పందించి అండగా నిలవాలని జనసేన తెలంగాణ అద్యక్షుడు శంకర్ గౌడ్ తెలిపారు. రెండు రోజుల క్రితం దుండగులు దుశ్చర్యకు పాల్పడిన కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ దేవాలయాన్ని శంకర్ జన సేన నేతలతో కలసి సందర్శించారు. మౌన దీక్ష చేస్తున్న స్థానికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అప్పుడే కాకుండా ఇలాంటి పరిస్థితులలో హిందువులంతా ఏకమై బలంగా నిలబడితే ఇలాంటి సంఘటనలు జరగవని అన్నారు. నిందితుడు సలీంను పూర్తిగా విచారించి అతని వెనుక ఎవరి హస్తముందో, ఉగ్ర కోణం ఉన్నదా, లేఖ రాజకీయ కోణం ఉన్నద అనే విషయాన్ని లోతుగా విచారణ జరపాలని కోరారు. దేవాలయాలపై దాడులు జరగకుండా దేశవ్యాప్తంగా ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని జనసేన జాతీయస్థాయిలో పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి సంఘటనలపై స్పందించి ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# బిల్డర్లను బెదిరించేందుకే హైడ్రా

హైదరాబాద్: మూసీ బ్యూటిఫికేషన్, హైడ్రా దూకుడుపై పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. హైదరాబాద్‌లోని హైడ్రా, మూసీ బాధితులకు అండగా ఉంటామని కేటీఆర్ ప్రకటించారు. ఈ ఉదయం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో సమావేశమైన ఆయన ఉద్యమకార్యాచరణపై చర్చించారు. పార్టీ నేతలతో సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాల కారణంగా హైదరాబాద్‌లో పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. ప్రణాళిక లేకుండా పేదలకు ఎవరూ అండగా లేరన్నట్లుగా దూకుడుగా వెళ్తోందని విమర్శిచారు. నోట్ల రద్దు చేసినప్పుడు మోడీ ఏ విధంగా రకరకాల కారణాలు చెప్పారో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో ప్రజలను మోసం చేస్తుందన్నారు కేటీఆర్. ఒక రోజు మూసీ సుందరీకరణ అంటారని... ఒక రోజు నల్గొండకు నీళ్లు అని, మరో రోజు రూ. లక్షా 50 వేల కోట్లు ఎక్కడివి అని డీపీఆర్ లేనే లేదంటూ రోజుకో మాటమాట్లాడుతున్నారని మండిపడ్డారు.
మూసీ చుట్టుపక్కల నిర్మించుకున్న ఇళ్లకు ప్రభుత్వమే 50 ఏళ్ల క్రితమే పర్మిషన్లు ఇచ్చిందని ఇప్పుడు కూల్చడం ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. కూలగొడతామని దుందుడుకుగా పోతామంటే కుదరదని అన్నారు. హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ విషయంలో ఒక భయానక వాతావారణాన్ని సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాను పెద్ద, పెద్ద బిల్డర్లను బెదిరించేందుకే ఉపయోగిస్తున్నారని తాము నమ్ముతున్నామన్నారు కేటీఆర్. మూసీ పేరిట ఏ విధంగా లూటీ చేస్తున్నారో ప్రజల దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. మూసీకి సంబంధించి 100 శాతం మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను రూ. 4 వేల కోట్లతో తాము నిర్మించామని తెలిపారు. మూసీ శుద్ధి చేశామన్న కేటీఆర్... నల్గొండ జిల్లాకు శుద్ధి చేసిన నీళ్లే వెళ్తాయన్నారు. దాని కోసం కొత్తగా ఖర్చు పెట్టాల్సిన పని లేదని చెప్పారు. కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేట్‌కు నీళ్లు తెచ్చేందుకు 11 వందల కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు.అన్నీ పట్టించుకోకుండా నల్గొండకు నీళ్లు ఇచ్చేందుకు ఇష్టం లేదా అంటూ ముఖ్యమంత్రి ఆరోపణలు చేయాల్సిన అవసరం లేదన్నారు కేటీఆర్. గతంలోనే మూసీ సుందరీకరణ చేపట్టాలని సుధీర్ రెడ్డి ఛైర్మన్‌గా ప్రయత్నం చేశామని గుర్తు చేశారు. అప్పుడే గరీబోళ్లకు అన్యాయం జరిగితే ఆ ప్రాజెక్ట్ వద్దని కేసీఆర్ చెప్పారని తెలిపారు. మానవీయ ముఖ్యమంత్రి ఉంటే ఆ విధంగా నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇప్పుడు మాత్రం రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డుగా బీఆర్ఎస్ నాయకులు ఉంటారని తెలిపారు కేటీఆర్. తాము నిర్మించిన అన్ని ఎస్టీపీలను కూడా పర్యటిస్తామన్నారు. మా ఫామ్ హౌసలు చట్ట విరుద్ధంగా ఉంటే కూల్చేయాలన్నారు కేటీఆర్. వాటిని కూలగొడితే రేవంత్‌కు ఆనందం కలుగుతుందంటే ఆ పని చేయాలన్నారు. అంతే కానీ పేద ప్రజల జోలికి మాత్రం వెళ్లొద్దని హితవు పలికారు.

# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి: పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్,అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 93 వేల ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.
జిల్లాలో ఐదు పత్తి మిల్లులు ఉన్నాయని రైతులు విక్రయాలు చేసేందుకు దగ్గరలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25 వ తేదీ వరకు పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలని ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్



మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిపాక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, ఆదనపు ఎస్పీ బోనాల కిషన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సందాని, వ్యవసాయశాఖ అధికారి విజయ భాస్కర్,జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్**

వినుకొండ,: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా జాన్ పాల్ అన్నారు. పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా వినుకొండ నియోజకవర్గం నకు వచ్చారు. ఈ సందర్భంగా వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు కీర్తి పాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా ఉందని, రిజర్వేషన్లు ఎత్తివేసే ఆలోచనలో వచ్చిన తీర్పు మాత్రమేనని వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్రంలో మెజారిటీగా వున్న మాలలు ఐక్యతతో వర్గీకరణకు మద్దతు తెలిపే ఏ రాజకీయ పార్టీలకైనా రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిఆయన అన్నారు. అన్ని రంగాల్లో ఉన్న మాలలను ఏకం చేసే విధంగా మాల మహానాడు కమిటీ బలంగా గ్రామ స్థాయిలోకి వెళ్లి పనిచేయాలని నూతన కమిటీని నియమించడం జరిగిందిఅని అన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గ గౌరవాధ్యక్షులుగా పమిడిపల్లి ఇశ్రాయేలు ను, కొన్ని చేర్పులు మార్పుల్లో భాగంగా నియోజకవర్గ కార్యదర్శిగా దార్ల ఎర్రయ్యను, నియోజకవర్గ గౌరవ సలహాదారుడుగా కొమ్మ తోటి కృపయ్యను నియమిస్తున్నట్టు అన్ని మండలాలలో కూడా ఉన్న కమిటీలు బలోపేతం చేసేదిశగా వీరు పని చేయాలని నియామక పత్రాలు అందజేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎంపికైన పమిడిపల్లి ఇశ్రాయేలు మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ బాధ్యత అప్పుజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు కి జాతీయ అధ్యక్షులు కి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి గ్రామంలో మాలలను ఈ పోరాటంలోకి భాగస్వాములు చేయడానికి అహర్నిశలు కష్టపడతానని తెలియజేశారు సమావేశ అనంతరం బొల్లాపల్లి నాయకులు బొందలపాటి రాజేష్ మరియు కమిటీ రాష్ట్ర అధ్యక్షు లు డా గోదా జాన్ పాల్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోంద్రు విజయ్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే వెంకటరావు పట్టణ అధ్యక్షుడు బేతం దేవానంద్ రాయన చిన్న, కొమ్మతోటి సుధాకర్, ఈపూరు మండల అధ్యక్షుడు పెనుమాల వెంకట్రావు, వినకొండ మండల ప్రధాన కార్యదర్శి పిడతల రాజా, పల్లపాటి భాస్కర్,జొన్నలగడ్డ సామేలు, అంబడిపూడి శీను, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధి గ్రస్థులకి శుభవార్త..!

సిద్దిపేట: సిద్దిపేట డయాలసిస్ సెంటర్ కు మరో 5 పడకలు మంజూరుఇప్పటికే 10 పడకలతో సిద్దిపేట లో డయాలసిస్ సేవలు కొత్త 5 పడకలతో మొత్తంగా 15 పడకలతో అందుబాటులో కి రానున్న డయాలసిస్ సేవలు

వ్యయ ప్రయాసల నుండి ఉపశమనం. కిడ్నీ వ్యాధి గ్రస్థులు సద్వినియోగం చేసుకోవాలి...మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.సిద్దిపేట లోని కిడ్నీ వ్యాధి గ్రస్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభవార్త చెప్పారు. మరో 5 పడకలు సిద్దిపేట డయాలసిస్ సెంటర్ లో అందుబాటులో కి రానున్నట్లు హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతం లోని కిడ్నీ వ్యాధి గ్రస్తుల వ్యయప్రయాసలు దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ తరవాత సిద్దిపేట లోనే తొలి డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేసుకున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం లో నగరాలకు పరిమితం అయిన ఈ డయాలసిస్ సెంటర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినక తొలి డయాలసిస్ సెంటర్ 5 పడకలతో సిద్దిపేట లో ఏర్పాటు చేసుకున్నాం తరవాత రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో కి తెచ్చామన్నారు. కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న రోగులు హైద్రబాద్ వెళ్లే పరిస్థితి. కానీ ఆ బాధను గుర్తించి సిద్దిపేట లోనే సెంటర్ ని ఏర్పాటు చేశామని, ఇలాంటి వ్యాధి తో బాధపడుతున్న వారు ఎంతో మంది, లక్షలు ఖర్చు పెట్టిన నయం కానీ వ్యాధి కానీ ఉచితంగా నయం అయ్యే విధంగా ఇది సిద్దిపేట ప్రజలకు ఒక వరమని చెప్పారు. మొదట 5 పడకలతో మొదలైన డయాలసిస్ సెంటర్ ప్రజల అవసరల దృష్ట్యా మరో 5 పడకలు మంజురు కాగా కొత్తగా హరీష్ రావు మరిన్ని విజ్ఞప్తుల మేరకు మరో కొత్తగా 5 పడకలు మంజురు అయ్యాయి. త్వరలోనే సిద్దిపేట డయాలసిస్ సెంటర్ లో అందుబాటులోకి రానున్నాయ్. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు వరం గా మారనుంది.

78వేల 800 కేసులు, తగ్గిన లక్షల ఖర్చు లు, వ్యయప్రయసలు సిద్దిపేట నియోజకవర్గం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక చొరవ తో రాష్ట్రం లోనే తొలి డయాలసిస్ సెంటర్ 2017 లో మొదట 5 పడకలతో ప్రారంభం అయింది. హరీష్ రావు వచ్చిన అనేక విజ్ఞప్తుల దృష్ట్యా 2019 లో మరో 5 పడకలు మంజూరు చేశారు. ప్రస్తుతం వందల మంది డయాలసిస్ సేవలు అందుబాటులో వస్తున్న తరుణం లో గడిచిన ఈ ఏడు సంవత్సరాలలో 78 వేల కేసులు అంటే వ్యాధి గ్రస్థులు రెండు మార్లు మూడు మార్లు చేసుకుకొనే అవకాశం ఈ డయాలసిస్ సెంటర్ లో బాధితులకు చికిత్స అందింది.. ప్రస్తుత తరుణం లో కిడ్నీ వ్యాధి గ్రస్థులు పెరిగారు, మరో వైపు హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి చేపించుకొనే ఆర్థిక పరిస్థితి లేకేపోవడం ఎన్నో వ్యయ ప్రయాసలు లోను కావడం తో ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు హరీష్ రావు గారి ద్రుష్టి కి రాగ మరో 5 పడకలు కొత్తగా మంజూరు అయ్యాయి. దీనితో సిద్దిపేట డయాలసిస్ సెంటర్ లో మొత్తం 15పడకల తో డయాలసిస్ సెంటర్ అందుబాటులో కి రానుంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మెదక్ పై దృష్టి...

హైదరాబాద్: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సరైన స్థానాలు దక్కని నియోజకవర్గల్లో మెదక్ ఒకటి. లోకల్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అన్ని జిల్లాలపై ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ పార్టీ మెదక్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందిరాగాంధీ ఎంపీగా గెలిచిన నేల కావడంతో పూర్వ వైభవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే మంగళవారం గాంధీ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి, మంత్రులు దామోదర్ రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, ఎమ్మెల్యే రోహిత్ రావ్, ఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని మహేష్ గౌడ్ అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అద్భుతమైన పాలన చేస్తున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగాల కల్పన, ఫ్రీ బస్, రుణ మాఫీ, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, స్కిల్ యూనివర్సిటీ ఇలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని జిల్లా నేతలకు పిలుపునిచ్చారు.ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉండేలా కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో మరింత లోతుగా పని చేయాలని, రాబోయే ఎన్నికలలో మరింత గట్టిగా పని చేయాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నియోజకవర్గ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. మెదక్ జిల్లాలో మంచి ఫలితాలు సాధించే దిశగా పని చేయాలని చెప్పారు.దీపాదాస్ మున్షి మాట్లాడుతూ, మెదక్ అంటే కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత ఉన్న జిల్లా అని అన్నారు. ఇక్కడ ఇందిరా గాంధీ గతంలో ఎంపీగా పని చేశారని గుర్తు చేశారు. "కార్యకర్తలకు మెదక్ అంటే ఎంతో ప్రేమ, అభిమానం ఉంది. మెదక్ జిల్లాలో కేసీఆర్, హరీష్ రావు లాంటి బీఆర్ఎస్ లీడర్స్ ఉన్నారు.అక్కడ మనం చాలా కష్టపడి పని చేయాలి. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వెళ్లాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయి. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మనం మంచి వ్యూహం తో పనిచేయాలి.మంచి ఫలితాలు వచ్చేలా అందరూ క్షేత్ర స్థాయిలో గట్టి పట్టుదలతో ముందుకు వెళ్లాలి" అనిసూచించారు మున్షి.

# హైదరాబాద్ నగర విస్తరణకు సకల చర్యలు తీసుకుంటాం

**- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే నిర్మాణరంగం విస్తరిస్తుంది**

**- బిల్డర్ల సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం బిల్డర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు**

**- హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము**

**: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

హైదరాబాద్ నగరాన్ని బాగా విస్తరింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బిల్డర్స్ తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశమయ్యారు. బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, యావత్ మంత్రిమండలి మీతో పంచుకోవాలని కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బిల్డర్లకు తెలిపారు. హైదరాబాద్ నగరం విస్తరణలో బిల్డర్స్ పాత్ర బలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా కోరుకుంటుంది అని తెలిపారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా మార్చేందుకు తాజా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం మాత్రమే వీటిని ఖర్చు చేస్తామని తెలిపారు.

ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియం లు , స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలపబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు బిల్డర్స్ కోరిన విధంగా బ్యాంకర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రధాన ప్రభుత్వ శాఖల ద్వారా బిల్డర్స్ కోరుకున్న విధంగా స్పష్టత ఇప్పిస్తామని బిల్డర్లకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. హైదరాబాద్ నగర రాజ్యాంగ విస్తరించింది. ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటలు కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉన్నత లక్షమే తప్ప ఈ ప్రభుత్వానికి మరో ఉద్దేశం లేదని వివరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచితేనే నిర్మాణరంగం పెరుగుతుంది, మూసీ నదిని పునర్జీవింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బలంగా భావిస్తుందని తెలిపారు. అనేక దశాబ్దాలుగా ఉన్న చెరువులు, కుంటలు క్రమంగా కనుమరుగవుతున్నాయి, వాటిని కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైన ఉందని వివరించారు. బిల్డర్స్ సంపద సృష్టికర్తలు.. మీ సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం.. రాష్ట్ర ప్రభుత్వం మీతో ఉంది.. రాష్ట్రంలో నిర్మాణరంగం ఎదగాలని యావత్ మంత్రి మండలి బలంగా కోరుకుంటుందని తెలిపారు. సమస్యలపై ఒక కమిటీ ఏర్పాటు చేసుకుంటామని బిల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు, మీ అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాను అని తెలిపారు. అన్ని అంశాలు ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం చేస్తామని తెలిపారు.

# నైరుతి పవనాల ఎఫెక్ట్....

**వానలు పడే అవకాశం**

హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు మన దేశం నుంచి ఉపసంహరించుకున్నాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రక్రియ మంగళవారంతో పూర్తయింది. అదే సమయంలో ఆగ్నేయ ద్వీపకల్ప భారతదేశంలో అక్టోబర్ 15న ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైంది. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో గుర్తించిన అల్పపీడనం నేడు వాయుగుండంగా మారుతోంది. అల్పపీడనం రాగల 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి వాయుగుండముగా నైరుతి బంగాళాఖాతములో బలపడే అవకాశం ఉందని వాతారణశాఖ అధికారులు తెలిపారు. ఈ వాయుగుండము మరో 24 గంటల్లో పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు ప్రయాణించనుంది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంలో సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు వరకు విస్తరించి ఉంది. ఇది ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. ఏపీకి రెడ్ అలర్ట్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్ లను భారత వాతావరణశాఖ జారీ చేసింది. రాయలసీమ లోని వైఎస్సార్ జిల్లా, అన్నమయ్య, తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లాలతో పాటు ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు భారీ వర్ష సూచనతో రెడ్ అలర్ట్ జారీ చేసి ప్రజలతో పాటు అధికారులను అమరావతి వాతావరణ కేంద్రం అప్రమత్తం చేసింది. లోతట్టు ప్రాంత ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బాపట్ల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. దాంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఏపీలోని మిగతా జిల్లాలైన ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల కు మోస్తరు వర్ష సూచనతో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మత్స్యకారు లు రెండు రోజులపాటు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని అధికారలు హెచ్చరించారు. తెలంగాణలో 2 రోజులపాటు వర్షాలు.. తెలంగాణలో కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవను న్నాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో నిజామాబాద్,కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబా బాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. రాత్రి ఆదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలో పలుచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాల పడతాయి. తెలంగాణలో గురువారం నాడు కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల,మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, హైదరాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# ట్రాన్స్ఫార్మర్ని తొలగించండి

**- ప్రమాదంగా మారిన ట్రాన్స్ఫర్**

**- ఇంట్లోకి వెళ్లాలంటే ట్రాన్స్ఫార్మర్ ని దాటాల్సిందే**

**- పలుమార్లు ఉన్నతధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు**




ములుగు: ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన గట్ల రవి అనే బాధితుడు తన ఇంటి ఎదురుగా ఉన్న ట్రాన్స్ఫార్మ్ తొలగించమని పలుమార్లు మండల అధికారులతో పాటు,జిల్లా ఉన్నతధికారులకు వినతులు సమర్పించిన పట్టించుకోవడంలేదని వాపోతున్నాడు.జాతీయ రహదారి పక్కన ఉన్న తన ఇంటికి ముందు వ్యవసాయ బావులకు సరఫర చేసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉందని,తన ఇంటి నేరుగా ఉండటంతో ఇంట్లోకి వచ్చే వెళ్లే క్రమంలో అది ఎప్పుడు ఎవరికీ తాకి ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో వనిగిపోతు న్నామని, ట్రాన్స్ఫార్మర్ వల్ల రోడ్డుపక్కన వెళ్తున్న పశువులు సైతం గతంలో మృత్యువాత పడ్డాయని బాధితుడు తెలిపాడు. ట్రాన్స్ఫార్మర్ భూమికి తక్కువ ఎత్తులో ఉండడం వల్ల వర్షాకాలంలో వరదలు సంభవించినప్పుడు, ట్రాన్స్ఫార్మర్ కరెంట్ వైర్లకు వర్షపు నీరు తాకుతూ వెళ్లడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందని, వర్షాలు పడుతున్న సమయంలో ట్రాన్స్ఫారం నుంచి విద్యుత్ మెరుగులు పడుతుండటంతో భయం భయంగా గడపాల్సి వస్తుందని తెలిపాడు. ట్రాన్స్ఫార్మర్ అడ్డుగా ఉండడంతో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి పనులు చేస్తున్న సిబ్బంది తన ఇంటి ముందు డ్రైనేజ్ వేయకుండా నిలిపి వేశారని, ట్రాన్స్ఫార్మర్ను తొలగిస్తే తప్ప డ్రైనేజీ నిర్మించమని తెగేసి చెప్తున్నారని, విద్యుత్ శాఖ వారిని ట్రాన్స్ఫార్మర్ తొలగించమని అడిగితే పొంతన లేని సమాధానం చెప్తూ దాట వేస్తున్నరని బాధితుడు వాపోతున్నాడు.గత సంవత్సరకాలం నుండి ఉన్నతాధికారుల కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరుగుతూ వినతులు సమర్పిస్తున్నప్పటికీ,కనీసం ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడంలేదని బాధితుడు తెలుపుతున్నాడు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫారం ప్రమాదం నుంచి తన కుటుంబంతో పాటు, తన ఇంటికి వచ్చి వెళ్లే ఇరుగుపొరుగు వారికి కూడా ప్రమాదం సంభవించకుండా తక్షణమే ట్రాన్స్ఫార్మర్ ని తన ఇంటి ముందు నుంచి తొలగించి,తమ ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా చర్యలు తీసుకొవాలని అధికారులను వేడుకుంటున్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

జగిత్యాల : పెన్షనర్ల పెండింగ్ సమస్యలను సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు ఎంతోకాలంగా డీఏ (కరువు భత్యం), పీఆర్సీ (పే రివిజన్ కమిషన్), ఇతర సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. మొత్తం ఐదు డీఏలు, రెండో పీఆర్సీ నివేదిక తోపాటు ప్రత్యేక ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారన్నారు. దీపావళి పండుగ దృష్ట్యా పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తమ టి.పి.సీ.ఏ. రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు వినతిపత్రం సమర్పించామన్నారు. పెండింగ్ డి.ఏ.ల విడుదల, పీ ఆర్.సీ. ఫిట్మెంట్ , రిటైర్మెంట్ బెనిఫిట్స్,వైద్య ఖర్చుల బిల్లులు,నగదు రహిత వైద్య సౌకర్యాల పై ,తదితర ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని కోరగా సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపు తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విష్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు,ఎండి.యాకూబ్,విఠల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,, సత్యనారాయణ, దేవేందర్ రావు,నారాయణ, వై.వేణుగోపాల్ రావు,, ప్రసాద్, మురళీదర్, కరుణ, విజయలక్ష్మి, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్యూటీలు మరచి.. ఫోన్లు పట్టి



కామారెడ్డి: డ్యూటీలు నిర్వహించవలసిన కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు తమ తమ ఫోన్లను చూడడంలో నిమగ్నమైపోయారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించాగా, అందులో బాగంగా కంటివైద్య శిబిరం నిర్వించారు. కంటి పరీక్షలు చేయించుకునేవారు ఒక్కరినీ ఒక్కరు తోసుకుంటూ వెళ్తున్న వీరిని ఒక వరుసలో పంపించవలసిన ఉద్యోగులు పక్కనే వారి సెల్ఫోన్లో చూడడంలో నిమగ్నం అయిపోయారు. అక్కడి డాక్టర్లు చెప్పిన వారు మాత్రం వారి వారి ఫోన్లను చూస్తూ కూర్చుండిపోయారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**